ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
ప్రభాత వార్త
గురువారం 01, ఫిబ్రవరి 2024 16 పేజీలు

## పదో తరగతి ఫలితాలపై ప్రత్యేక దృష్టి

100శాతం ఉత్తీర్ణత సాధించాలి : సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ గౌతమ్




16వ పేజీలో...



# మావోయిస్టుల టెక్నాలజీ

2 లో..



## దండకారణ్యంలో డంపర్‌లు

టెర్రరిస్టుల తరహాలో స్థావరాలు

ఇంద్రావతి నదికి అడ్డంగా సొరంగ నిర్మాణం

చేధించిన భద్రతా బలగాలు

నివ్వెరపోయిన నిఘా వ్యవస్థ

చర్ల, ప్రభాతవార్త : దండకారణ్యంలో రోజు రోజుకూ ఎదురవుతున్న సవాళ్ళను అధిగమించేందుకు మావోయిస్టులు ఎప్పటికప్పుడు కొత్త ఒరవడికి (నయా టెక్నాలజీ) శ్రీకారం చుడుతున్నారు. ఛత్తీస్‌గఢ్‌లో పట్టుకోసం నిరంతరం పోరాడుతూ ఉద్యమాన్ని ఉధృతం చేస్తున్న క్రమంలో భద్రతా బలగాల నుండి ఎదురవుతున్న సవాళ్ళను అధిగమించేందుకు ఎప్పటికప్పుడు తమ పంథా మార్చుకుంటూ ముందుకు సాగుతున్నారు. అందులో భాగంగా మెరుపు దాడులే లక్ష్యంగా చేసుకుని దండకారణ్యంలో అక్కడక్కడా బంకర్లు (సొరంగాలు) తవ్వినట్లు తెలుస్తుంది. తాజాగా బీజాపూర్ జిల్లాలోని ఇంద్రావతి నదికి సమీపంలో మావోయిస్టులు తవ్విన భారీ బంకర్‌ను భద్రతా బలగాలు కనుగొన్నాయి.



తోటల్ని పరిశీలిస్తున్న డాక్టర్ ఎంవి ప్రసాద్

# అవి నపుంసక మొక్కలే

తేల్చిపారేసిన శాస్త్రవేత్తలు

సత్తుపల్లి తోటల్ని పరిశీలించిన నిపుణుల బృందం

అదిరిపడ్డ ఆయిల్‌ఫెడ్

గగ్గోలు పెడుతున్న పామాయిల్ రైతులు

గతంలో గల్లంతైన సీడ్‌లింగ్స్ కథ ఏమయిందో

ఇలాంటి సమస్యలు ఇంకెన్నో..

2 లో..

సత్తుపల్లి/అశ్వారావుపేట-ప్రభాతవార్త

అవి నపుంసక పామాయిల్ మొక్కలేనని జాతీయ పామాయిల్ పరిశోధనా స్థానం శాస్త్రవేత్త తేల్చిపారేశారు. సత్తుపల్లి మండలం నారాయణపురం పరిసరాల్లోని పలు పామాయిల్ తోటల్లో "ఆఫ్‌ప్లాంట్స్" వచ్చి రైతాంగం ఆందోళన పడుతున్న నేపధ్యాన్ని తొలుత ప్రభాతవార్త వెలుగులోకి తెచ్చిన నేపథ్యం గుర్తుండే ఉంటుంది. పుచ్చకాయల సోమిరెడ్డి కుటుంబానికి చెందిన ఈ తోటల్లో 700 మొక్కలు నాటితే అందులో ఏకంగా 500కి పైగా పనికిమాలినవిగా గుర్తించడం జరిగింది. ఆరేళ్ళపాటు ఆరుగాలం శ్రమించిన బాధితులకు ఏడుపొకటే తక్కువ. ఈ పర్యవసానంతో రైతాంగమంతా అప్రమత్తమైంది. ఆయిల్‌ఫెడ్‌తో హార్టికల్చర్ విభాగాలు రెండుసార్లు సందర్శించి వారికితోచినవేవో చెప్పేసి పోయారు. అంతమాత్రాన సమస్య ఆగిపోదుకదా.,రైతులు ఆందోళన చేస్తూనే ఉన్నారు.



3వ పేజీలో...

## నేర ప్రవృత్తిని మార్చుకోకుంటే రౌడీషీట్

హద్దు మీరితే కఠిన చర్యలు తప్పవు

శాంతి భద్రతలకు విఘాతం కలిగించొద్దు

ప్రతి ఒక్కరి కదలికలపై ప్రత్యేక నిఘా

పోలీస్ కమిషనర్ సునీల్‌దత్



8వ పేజీలో...

## మల్టీ డిపార్ట్‌మెంట్ సదస్సులు

-5 నుండి 10 వరకు సమావేశాలు

- మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్



9వ పేజీలో...

## రాజకీయ పార్టీ నాయకులతో మున్సిపల్ కమిషనర్ సమావేశం

# మావోయిస్టుల టెక్నాలజీ

(మొదటి పేజీ తరువాయి..)

**-దండకారణ్యంలో డంపర్‌లు**

సైనికులు నుండి ఎటువంటి ప్రమాదం వాటిల్లకుండా నిఘా కంటికి కనపడకుండా ఉండేందుకు టెర్రరిస్టులు తలదాచుకునేందుకు సరిహద్దు ప్రాంతాలలో భారీ బంకర్‌లు (సొరంగాలు) తవ్వి అందులో తలదాచుకోవడం ఇదే మొదటిసారిగా వింటున్నాం. మావోయిస్టులు సైతం దండకారణ్యంలో సొరంగాలు తవ్విన విషయం ఒక్కసారిగా బాహ్య ప్రపంచానికి తెలియడంతో నిఘా వ్యవస్థతో పాటు యావత్ ప్రజానీకం ఉలికిపాటుకు గురైంది. దండకారణ్యంలో మావోయిస్టులు తవ్విన సొరంగం కిలో మీటర్ పొడువునా గాలి వెలుతురు వచ్చే విధంగా టెక్నాలజీ ఉపయోగించి నిర్మాణం చేపట్టడంతో ఆశ్చర్యానికి గురైన కేంద్ర రాష్ట్రాల ఇంటెలిజెన్స్ వ్యవస్థ అసలు ఇప్పుడు ఇటువంటి సొరంగాలు మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాలలో ఎన్ని ఉండి ఉంటాయా అన్న సందేహాలు వ్యక్తం చేస్తుంది.

**-టెర్రరిస్టుల తరహాలో డంపర్లు**

ఇంద్రావతి నదికి సమీపంలో మావోయిస్టులు తవ్విన డంపర్ టెర్రరిస్టుల స్థావరాలకు ఏమాత్రం తీసిపోని విధంగా ఉండటం మొత్తం భద్రతా వ్యవస్థే నివ్వెరపోయింది. ఇప్పటికే మావోయిస్టులు లేటెస్టు టెక్నాలజీని ఉపయోగించి మెరుపు దాడులకు పాల్పడుతున్నారు. ఇటీవల ధర్మారం బేస్ క్యాంపు పై రాకెట్ లాంఛర్‌లతో దాడికి పాల్పడిన విషయం తెలిసిందే. మావోయిస్టులకు పెద్ద మొత్తంలో ఆయుధ సామాగ్రి ఎలా అందుతుంది అన్నది నేటికి నిఘా వ్యవస్థ చేదించలేకపోయింది. కిలోమీటర్ సొరంగం తవ్వాలంటే మనుషుల వల్ల కాని పని అయితే మిషన్ సహాయంతోనే ఆ పనులు చేసారా.. అయితే వారికి మిషనరీ ఎక్కడ నుండి వచ్చింది అన్న అనుమానాలు ఉన్నాయి. మావోయిస్టులు దాడులు చేసిన క్రమంలో జేసీబీలను తమ వెంట తీసుకొని వెళ్లారు. వాటిని సంబంధిత వ్యక్తులకు స్వాధీనం చేసిన దాఖలాలు కనిపించడం లేదు. అయితే అవి దండకారణ్యంలో ఉన్నాయా.? లేక రహదారి పనులకు ఉపయోగించే వాటితో సొరంగాలు తవ్వారా.? అన్న ప్రశ్నలు ఉత్పన్నం అవుతున్నాయి. ఆయా కోణాల్లో విచారిస్తున్నట్లు వినికిడి తెలిసింది.

**-సొరంగ మార్గాన్ని చేదించిన భద్రతా బలగాలు**

ఇంద్రావతి నది సమీపంలో మావోయిస్టులు తవ్విన భారీ సొరంగాన్ని భద్రతా బలగాలు కనుగొన్నాయి. అటవి ప్రాంతంలో మావోయిస్టులే లక్ష్యంగా చేసుకొని కూబింగ్ చేపట్టిన భద్రతా బలగాలకు ఓ ప్రాంతంలో చెక్కలు అమర్చి పైన మట్టిపోసిన ప్రాంతాన్ని గమనించారు. వాటిని తొలగించి చూడగా భారీ సొరంగం బయటపడింది. అందులోకి భద్రతా బలగాలు ప్రవేశించి పరిశీలించారు. ఆ సమయంలో అందులో ఎవరూలేకపోవడం గమనార్హం.

ఆయుధ సంపత్తి భద్రత దాడుల కోసమే సొరంగ నిర్మాణం చేసి ఉంటారని భద్రత బలగాలు భావించాయి. మావోయిస్టులు తవ్విన సొరంగాన్ని ధ్వంసం చేసిన భద్రత బలగాలు దండకారణ్యంలో మావోయిస్టుల సొరంగ మార్గాలపై అన్వేషణ ప్రారంభించారు. దండకారణ్యాన్ని షెల్టర్ జోన్‌గా భావించిన మావోయిస్టులు ఉద్యమంలో ఎదురవుతున్న సవాళ్లను అధిగమనించేందుకే ఈ తరహా పథకం రచించినట్లు తెలుస్తుంది.

# అవి నపుంసక మొక్కలే

(మొదటి పేజీ తరువాయి..)

నేరుగా రాష్ట్రముఖ్యమంత్రికే ఫిర్యాదు చేయడంతో.,యంత్రాంగం ఒకటే పరుగు. హైద్రాబాద్ నుంచి ఫోన్లమీద ఫోన్లు. నారాయణపురం వ్యవహారం ఏం చేశారంటూ ఆరాలు. అసలే రకరకాల సమస్యలతో తెలంగాణా ఆయిల్‌ఫెడ్ నిద్రలేని రాత్రులు గడుపుతుంటే.,మధ్యలో పులిమీద పుట్రలా ఈ నపుంసక సమస్యొకటి. పరిహారం లక్షల్లో చెల్లించాలనే డిమాండ్లు రోజురోజుకూ ఊపందుకుంటున్నాయి. బిపి లు పెరక్కుండా ఎలా ఉంటాయి చెప్పండి. ఈ పరిస్థితుల్లో సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ ఎంవి.ప్రసాద్ అసలీసమస్యేమిటో తెలుసుకునేందుకు బుధవారం ఫీల్డ్ పరిశీలించారు.

**ఇవి నపుంసక మొక్కలే :**

నారాయణపురం గ్రామంలోని పుచ్చకాయల సోమిరెడ్డి కుటుంబానికి చెందిన తోటలో బుధవారం నాటి డాక్టర్ ప్రసాద్ పరిశీలన భయంకర నిజాన్ని బయటపెట్టింది. 75 మొక్కలు "అఫ్‌ప్లాంట్సే నని" అధికారికంగా ప్రకటించడంతో రైతులతో పాటు తెలంగాణా ఆయిల్‌ఫెడ్ కూడా అదిరిపడింది. దీని వయసు ఆరేళ్లని ఇందాకే చెప్పుకున్నాం. ఐతే ఇంతకుముందే ఇందులో ఓ వంద చెట్లను ఇదే అనుమానాలతో తీసిపారేసి, తిరిగి మంచివి తెచ్చి నాటారు. అంటే అవీఇవీ కలిపి 175 చెట్లన్నమాట. ఇవన్నీ పనికిమాలినవే. అంత మాత్రాన తత్తిమావి పూర్తిస్థాయిలో ఆరోగ్యవంతమైనవేనని కూడా చెప్పలేం. ఎందుకంటే అవన్నీ నీరసించే ఉన్నందున.,శాస్త్రవేత్తలు సాధారణంగా అందరికీ చెప్పే పడికట్టు సలహాలే ఇక్కడా ఇచ్చారు. "బోరాన్-మెగ్నీషియం లోపం ఉన్నదని..,డ్రిప్‌నీళ్ళు మొక్కల మొదళ్లమీద పడనీయొద్దని" ఇలాంటివన్నమాట. ఈ పెదవి విరుపులు మావికాదు. ఇందులోని రైతులే కొందరు ఇలా వ్యాఖ్యలు చేశారు. ఇదీ ఇప్పటిదాకా జరిగిన సంఘటన. రాగాబోగా చివరికి ఏమయిందంటే.,ఉన్నదున్నట్లు నివేదికని ప్రభుత్వానికి సమర్పిస్తామని, మిగిలిన విషయాలు మీరూవాళ్ళూ చూసుకోవాలని చెప్పేశారు. "మిగిలిన విషయాలంటే" జరిగిన నష్టానికి సమాధానమన్నమాట. నిజమే కదా దీనికి శాస్త్రవేత్తలు ఏం చేయగలరు.



సమస్యని విశ్లేషిస్తున్న హార్టికల్చర్ అధికారులు

**మిస్సయిన సీడ్‌లింగ్స్‌కి పెనాల్టీలు వేశారా..**


ఆరేళ్ళ క్రితం అశ్వారావుపేట ఆయిల్‌ఫెడ్ నర్సరీనుంచి 26వేలకు పైగా సీడ్‌లింగ్స్ మాయమైనట్లు.,అందుకుగాను ఒక అధికారికి ఏకంగా రూ.35లక్షల పెనాల్టీ వేసినట్లు చాలారోజులుగా వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. హెడ్డాఫీస్‌లో ఈమధ్య తీయబడ్డ ఓ ఉద్యోగియితే తనవద్ద ఇందుకు పక్కా ఆధారాలున్నాయంటూ.,ఈ జరిమానాని అనేక కారణాలతో రూ.10కి తగ్గించారనేది కూడా ప్రచారంలో పెట్టారు. అదే కాలంలో ప్రభాతవార్త అనేక వరుస కథనాలను అందించిన విషయం పాఠకులకు గుర్తుండే ఉంటుంది. "మట్టి తినేస్తున్నారు" శీర్షికతో వార్తలు ఇవ్వడం జరిగింది. అంటే బ్యాగుల్లో పామాయిల్ అంట్లను పెంచేందుకు వినియోగించే ఎర్రమట్టిలో నాణ్యత లేదని, దుబ్బ ఇసుకను వాడుతున్నారని, దీనివల్ల రైతాంగం నష్టపోతుందని ఇలాంటి విషయాన్ని జోడించి, వ్యవహారాన్ని బయటపెట్టాం. నాటి ఎండి నిర్మల కూడా దీనిపై స్పందించి, పనిగట్టుకుని అశ్వారావుపేటకు వచ్చి తనిఖీ చేసి, తన అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఇప్పుడు దీన్నెందుకు చెప్పాల్సివచ్చిందంటే.,ఇప్పుడేవైతే మొక్కలు పనికిరాకుండా పోయాయో.,అవి ఆనాటి 2018 దుబ్బఇసుక బ్యాచ్‌కి చెందినవే. దీనిపై రాబోయే రోజుల్లో మరింత శాస్త్రీయకోణంలో మరెన్నో నిజాలను బయటపెట్టడం జరుగుతుంది. హార్టికల్చర్ ఉన్నతాధికారులు రమణ, భారతి, ఆయిల్‌ఫెడ్ సీనియర్ నిపుణులు రాజశేఖర్‌రెడ్డి, ఆకుల.బాలకృష్ణ, పెద్దసంఖ్యలో రైతులు ఈ పరిశీలనలో పాల్గొన్నారు. అన్నట్లు ఓ విషయం మరిచాం. తాజా సందర్శన సందర్భంగా ఒక దశలో ఈ టీంతో రైతాంగం తీవ్రస్థాయిలో వాగ్వివాదానికి దిగడం గమనార్హం.

# ఆక్రమణలపై రాజకీయ ఒత్తిళ్లు

## వెనుదిగిరిన బల్దియా అధికారులు

*పోచమ్మ మైదాన్, జనవరి 31, ప్రభాతవార్త*

గ్రేటర్ వరంగల్ మహానగరం 25వ డివిజన్ పోచమ్మ మైదాన్ జంక్షన్ పరిధిలోని మండి బజార్ మెయిన్ రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఫుట్‌పాత్, రోడ్డు ఆక్రమణలపై బల్దియా ఉక్కు పాదం మోపింది. బుధవారం ఉదయం భారీ పోలీసు బందోబస్తులతో మండిబజార్ ప్రాంతం లోని రోడ్డును ఆక్రమించుకుని వ్యాపా రాలు చేస్తున్న వారి సముదాయాల ముందర ఉన్నటు వంటి రేకుల షెడ్లు, పూల దుకాణాలు, రోడ్డుపైనే ఉన్న టిఫిన్ సెంటర్ల తోపుడు బండను జేసీబితో సాయంతో తొలగించడం జరిగింది. ఇందులో భాగంగా కొంతమంది చిరు వ్యాపారస్తులు అధికార పార్టీ నాయకులు అవడంతో రోడ్డును అనుకుని ఉన్న ఆక్రమణలను తొలగించ కపోవడంపై పలు విమర్శలు వెల్లువెత్తాయి. పోచమ్మ నుండి మండి బజార్ వరకు రోడ్డుపై ఉన్నటువంటి ఆక్రమణలు తొలగించడం మొదలు పెట్టగా ముచ్చటగా మూడు తొలగించగానే ఆ ఆక్రమణలను తొలగించడం ఆపివేయాలని వచ్చిన అధికారులకు ఫోనులో అధికార పార్టీకి చెందిన ప్రజా ప్రతి నిధులు, నాయకులు హెచ్చరించిన నేపథ్యంలో బల్దియా అధికారులు వెనుతిరిగి పోయా రని స్థానికంగా చర్చనీయాంశంమైంది. దీంతో చేసేది ఏమీ లేక అధికార పార్టీ నేతల ఒత్తిళ్ల కారణంగా వరంగల్ మహానగర పాలక సంస్థ అధికారులు అక్రమ నిర్మాణాల కూల్చి వేతలను ఆపివేశారు.



# రామాలయం ఆధ్వర్యంలో నిత్యాన్నదానానికి విరాళం

*భద్రాచలం కల్చరల్, ప్రభాతవార్త :*

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి హైద్రాబాద్‌లోని మియాపూర్‌కు చెందిన మల్లాది వెంకట సుబ్రహ్మణ్య విజయకృష్ణ రూ.1లక్ష విరాళాన్ని సమర్పించారు. బుధవారం శ్రీస్వామి వారి దర్శనార్థమూ విచ్చేసిన వీరు ఈ విరాళాన్ని దేవస్థాన సూపరింటెండెంట్ లింగాల సాయిబాబా, ఇన్స్‌పెక్టర్ రామిరెడ్డిలకు అందజేశారు. ఈ సందర్భంగా దాతలను దేవస్థాన అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహింపజేసి, దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదపండితుల వేదాశీర్వచనం అనంతరం శ్రీస్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు.

# అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

**-నగర మేయర్ గుండు సుధారాణి**

*వరంగల్ మున్సిపాలిటీ, జనవరి 31 ప్రభాతవార్త :*



ఎస్సీ సబ్‌ప్లాన్ కింద కొనసాగుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో ఎస్సీ సబ్‌ప్లాన్ కింద అభివృద్ధి పనుల పురోగతిని పైపులైన్ లీకేజీలపై ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షించారు. ఈసందర్భంగా మేయర్ మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ పరిధిలోని ఎస్సీ సబ్‌ప్లాన్ కింద 25కోట్లరూపాయలతో మురుగు కాలువలు అంతర్గత రోడ్లు, ఎస్సీ ప్రాంతాల అభివృద్ధి పనులు చేపట్టగా అందులో 50శాతం మాత్రమే పనులు పూర్తయ్యాయని, మిగిలిన పనుల్లో వేగం పెంచి సకాలంలో పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మహానగరంలో పలుప్రాంతాల్లో నీటి పైప్‌లైన్ లీకేజీల వల్ల తాగునీరు వృధాగా పోతున్నదని, దీని ద్వారా నగర ప్రజలకు కూడా ఇబ్బందులు కలుగుతున్నాయని ప్రత్యేక డ్రైవ్ చేపట్టి ప్రణాళిక ప్రకారం నీటి లీకేజీలను అరికట్టడానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. సమీక్షలో ఎస్సీ కృష్ణారావు, ఈఈ రాజయ్య, డీఈలు రవికుమార్, సంతోష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షల నియంత్రణ అధికారిగా ఆచార్య నరసింహాచారి

*ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 31 ప్రభాతవార్త :*

కేయూ పరీక్షల నియంత్రణ అధికారిగా ఆచార్య ఎస్.నరసింహాచారిని నియమిస్తూ వైస్‌చాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్ ఆదేశాల మేరకు అసిస్టెంట్ రిజిస్ట్రార్ పెండ్లి అశోక్‌బాబు ఉత్తర్వులు జారీచేశారు. దూరవిద్య కేంద్ర సంచాలకులుగా ఆచార్య వి.రామచంద్రం, యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల (కో ఎడ్యుకేషన్) ఇన్‌చార్జి ప్రిన్సిపాల్‌గా ఆచార్య ఎం.సదానందం, కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ కళాశాల ప్రిన్సిపాల్‌గా ఆచార్య పి.అమరవేణి, యూనివర్సిటీ పీజీ కళాశాల సుబేదారి, హన్మకొండ ప్రిన్సిపాల్‌గా ఆచార్య పి.వరలక్ష్మి, విశ్వవిద్యాలయ వ్యాయామ కళాశాల ప్రిన్సిపాల్ గా డా.ఏటీబీటీ ప్రసాద్‌ను నియమిస్తూ రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు బుధవారం సాయంత్రం ఉత్తర్వులు జారీచేశారు. పలువురు బోధనా బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు వీరిని అభినందించారు.

# నేర ప్రవృత్తిని మార్చుకోని యెడల రౌడీషీట్

**- హద్దు మీరితే కఠిన చర్యలు తప్పవు**
**- శాంతి భద్రతలకు విఘాతం కలిగించొద్దు**
**- ప్రతి ఒక్కరి కదలికలపై ప్రత్యేక నిఘా**
**- పోలీస్ కమీషనర్ సునీల్‌దత్**







*క్రైమ్ ఖమ్మం, ప్రభాతవార్త జనవరి 31:*
నేర ప్రవృత్తిని మార్చుకోని ఎడల రౌడీషీట్ తెరుస్తామని హద్దు మీరితే కఠిన చర్యలు తప్పవని జిల్లా పోలీస్ కమీషనర్ సునీల్‌దత్ హెచ్చరించారు. బుధవారం ఖమ్మం టుటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్‌ల్లో మార్పు కోసం వారితో అవగాహన ముఖాముఖి ములాఖత్ చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్కొక్కరినుంచి పూర్తి వివరాలు తెలుసుకొని ఎక్కడెక్కడో నివాసం ఉంటున్న సమాచారం వారు పనిచేస్తూ జీవిస్తున్న తీరుతెన్నులపై చర్చించామన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించేవిధంగా ప్రవర్తించిన హద్దు మీరినా కఠినంగా వ్యవహరిస్తామని నేర ప్రవృత్తిని వీడితే రౌడీషీట్ తొలగిస్తామని హితవు పలికారు. నేర ప్రవృత్తిని మార్చుకోవడానికి కౌన్సిలింగ్ మంచి అవకాశమని రౌడీషీట్ ఉన్న ప్రతి ఒక్కరి కదలికలపై ప్రత్యేక నిఘా బృందాలు వినియోగిస్తామన్నారు. ఒకవేళ నేర ప్రవృత్తిలో మార్పు లేకుంటే ప్రివెంటివ్ డిటెన్షన్ యాక్టు కింద నమోదు చేయడంతో పాటు గతంలో నేరాలకు పాల్పడిన నేర స్వభావం కలిగినవారు. నేర ప్రవృత్తిని వీడాలన్నారు. కాదని ఎవరైనా నేరాలకు పాల్పడితే సమాజంలో చెడు ప్రవర్తనతో పాటు మంచి ప్రవర్తనతో నడవడికతో ముందుకు కొనసాగాలని ఎక్కడైనా రౌడీషీటర్‌లు నేరస్తులు ఇబ్బందులు పెడితే తమ దృష్టికి తీసుకు రావాలన్నారు. ప్రభుత్వ, ప్రయివేటు భూముల కబ్జాలకు పాల్పడే రౌడీషీటర్లు , రియలర్టర్లు పై పోలీసులు దృష్టి సారించినట్లు తెలిపారు. జిల్లాలో జరిగిని నేరాల్లో ఎక్కువమంది రౌడీషీటర్లే నిందితులుగా ఉంటున్నారని సివిల్ కేసుల్లో జోక్యం చేసుకుని దాడులకు పాల్పడుతున్నట్లు వివరించారు. పోలీసు రికార్డుల్లోకి ఎక్కుతున్న నేపథ్యంలో వారిపై ప్రత్యేక నిఘా పెట్టి కట్టడి చేయడానికి ముందుగా కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నామని చెప్పారు. పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదు కాకుండా సత్ప్రవర్తనతోఉన్నటువంటి పాత నేరస్తుల ఒక్కొక్కరి కేసు డైరీని పరిశీలించి వారి మీద మోపిన రౌడీషీట్‌ను తొలగించడం జరిగిందన్నారు. బహిరంగ ప్రదేశాల్లో న్యూసెన్స్ చేసే ఆకతాయిల పట్ల కఠినంగా ఉండాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఏసిపి యస్‌వి హరికృష్ణ , సీఐ బి బాలకృష్ణ కూడా పాల్గొన్నారు.

# భారీ వాహనాలు తరలిస్తున్న దొంగల పట్టివేత

*క్రైమ్ ఖమ్మం, ప్రభాతవర్త జనవరి 31:*
ఖమ్మం నగరంలోని బైపాస్ రోడ్డునుండి విజయవాడ వైపు వెళ్లే మార్గంలో దొంగిలించిన లారీని విక్రయించడానికి తరలిస్తుండగా పోలీసుల వాహన తనీఖీల్లో ఇద్దరు అనుమానితుల్ని అనుమానించి విచారించడంతో లారీని దొంగిలించినట్టుగా నిందితులు ఒప్పుకున్నట్లు నగర ఏసిపి ఎస్‌వి.హరికృష్ణ తెలిపారు. బుధవారం త్రీటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో వెల్లడించిన వివరాలు ఇలా వున్నాయి. ఈ నెల 19వ తేదీన ఖమ్మం కాల్వోడ్డులో వున్న పాత నిమ్మకాయల మార్కెట్ ఎదురుగా నిలిపివున్న యండి.జోహార్ అనే వ్యక్తి కి చెందిన 10 టైర్ల లారీని గుర్తు తెలియని దొంగలు దొంగిలించడం జరిగింది అట్టి లారీని పోలీసులు చాకచక్యంతో నిఘా పెట్టడం వల్ల నిందితులు చిరంజీవి, ఎలీషాలను గుర్తించారు. ఇద్దరు నిందితులను పంచుల సమక్షంలో విచారణ అనంతరం లారీని తామే దొంగిలించి అతి తక్కువ ధర గుంటూరుకు చెందిన వ్యక్తికి రు.3 లక్షలకు విక్రయించడం జరిగింది. రు.2 లక్షలు వారిద్దరు సమానంగా పంచుకున్నట్లు వాస్తవాన్ని అంగీకరించారు. మరో లక్ష రూపాయలు లారీ అమ్మిన రు. 3లక్షల్లో రు. లక్ష ఖర్చు చేసినట్లు పోలీసుల ఎదుట జరిగిన వాస్తవాన్ని తెలిపారు. వారిని అరెస్టు చేసి రిమాండుకు తరలించినట్లు పేర్కొన్నారు.

# అక్రమంగా రవాణా చేస్తున్న 6.610 కేజీల గంజాయి పట్టివేత

*నేలకొండపల్లి, జనవరి 31 ప్రభాతవార్త:*
చెరువుమాధారం క్రాస్‌రోడ్ వద్ద బుధవారం అనుమానాస్పద స్తితిలో కన్పించిన ఒక వ్యక్తి బ్యాగ్ నందు ఆరు ప్యాకెట్లలో గల 6కేజీల 610 గ్రాముల గంజాయిని ఎక్సైజ్ పోలీసు అధికారులు పట్టుకున్నారు. భద్రాచలం నుంచి హైదరాబాద్‌కు వయా కోదాడ మీదుగా అక్రమంగా ఒక వ్యక్తి గంజాయి రవాణా చేస్తున్నారనే సమాచారం మేరకు నేలకొండపల్లి ప్రొహిబిషన్, ఎక్సైజ్ సిఐ కే.పోశెట్టి ఆధ్వర్యంలో ఎక్సైజ్ అధికారులు,



సిబ్బంది ఆకస్మికంగా దాడి చేసి పట్టుకున్నారు. ఈ అక్రమ రవాణాకు కారకుడైన పశ్చిమ బెంగాల్‌కు చెందిన జయదేబ్ సర్కార్ వద్ద గల బ్యాగ్‌ను వారు తనిఖీ చేయగా ఆరు గంజాయి ప్యాకెట్‌లు లభించాయి. అక్రమంగా గంజాయిని రవాణా చేస్తున్న జయదేబ్ సర్కార్‌తో పాటు గంజాయి ప్యాకెట్‌లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు స్దానిక ప్రొహిబిషన్, ఎక్సైజ్ సిఐ కే.పోశెట్టి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్దానిక ఎక్సైజ్ ఎస్సైలు పి.రాధాకృష్ణ, బి.శంకర్, హెడ్‌కానిస్టేబుల్ పి.శ్రీనివాస్, ఎక్సైజ్ కానిస్టేబుల్స్ జే.రామారావు, వి.వెంకటేశ్వర్లు, బి.హరీష్‌కుమార్, ఎస్.బలరామ్, పి.శ్రీలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## వరి పొలాలను పరిశీలించిన వ్యవసాయ శాస్త్రవేత్త, అధికారుల బృందం

*నేలకొండపల్లి, జనవరి 31 ప్రభాతవార్త:*
బుద్ధారం, బైరవునిపల్లి గ్రామాలకు చెందిన ఆరెకట్ల గురునాధం, భాస్కరరావు, జిడుగు సాంభశివరావు వరి పొలాలను బుధవారం మధిర వ్యవసాయ పరిశోధనా కేంద్ర శాస్త్రవేత్త టి.భరత్‌కుమార్ ఆధ్వర్యంలో కూసుమంచి ఏడిఏ ఎస్.విజయచంద్ర, నేలకొండపల్లి మండల వ్యవసాయ అధికారిణి దేశబోయిన అరుణకుమారి బృందం సందర్శించి పరిశీలించారు. బుద్దారం గ్రామంకు చెందిన రైతులు ఆరెకట్ల గురునాధం, భాస్కరరావులతో పాటు మరి కొందరు రైతులు ప్రయివేట్ డీలర్ వద్ద అంకుర్ కంపెనీ శతాయం వెరైటీ వరి రకం నవంబర్ చివరి వారంలో నారుపోసి డిసెంబర్ చివరి వారంలో నాటు వేసారు. ఇప్పటి వరకు పంట కాలం 60-70రోజులు వ్యవధిలో ఉంది. వరి పంట ఎదగలేదని, కంకులు త్వరగా వచ్చాయని రైతులు చేసిన ఫిర్యాదు మేరకు వ్యవసాయ శాస్త్రవేత్త టి.భరత్‌కుమార్ పంట పొలాలను పరిశీలించారు. పంట కాలం 100-110 రోజుల వ్యవధి అని, 60-70 రోజుల వ్యవధిలో కంకులు వచ్చినా ఫర్వాలేదని ఆయన చెప్పారు. దిగుబడి బాగానే వస్తుందన్నారు. తక్కువ రోజుల పంట వలన పిలకల దిశ తగ్గి కంకులు త్వరగా వస్తాయని దిగుబడి తేడా ఉండదని ఆయన చెప్పారు. కొత్త రకాలు పంటగా వేసుకునేటప్పుడు ఎక్కువ ఎకరాలలో కాకుండా తక్కువ ఎకరాలలో వేసుకోవాలని ఆయన రైతులకు సూచించారు.

# నేరాలు-దారుణాలు

## ఆర్థిక ఇబ్బందులతో యువరైతు భూక్య మంగ్యా ఆత్మహత్య

*నేలకొండపల్లి, జనవరి 31 ప్రభాతవార్త:*



మూటాపురం గ్రామంకు చెందిన యువరైతు భూక్య మంగ్యా (45) బుధవారం ఆత్మహత్యకు పాల్పడినట్లు గ్రామస్తులు చెప్పారు. ఆర్ధిక ఇబ్బందుల కారణంగానే భూక్య మంగ్యా ఈ ఘాతుకానికి పాల్పడినట్లు వారు చెప్పారు. మృతుడు భూక్య మంగ్యాకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఆర్ధిక అప్పుల ఇబ్బందుల వలన ఆత్మహత్యకు పాల్పడిన యువరైతు భూక్య మంగ్యా కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

## కూలీల ఆటో బోల్తాన- 8 మందికి తీవ్ర గాయాలు

*కరకగూడెం,ప్రభాతవార్త:*



పొలం పనులకు వెళుతున్న కూలీల ఆటో అదుపుతప్పి బోల్తా పడింది.ఈ ప్రమాదంలో 8 మంది కూలీలకు గాయాలయ్యాయి.ప్రత్యేక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం కరకగూడెం మండలంలోని తుమ్మలగూడెం,అనంతారం గ్రామాలకు చెందిన రైతుకూలీలు పద్మాపురం గ్రామం వద్ద వరినాటు వేసేందుకు బుధవారం ఉదయం బయలుదేరగా.అనంతారం గ్రామం దాటగానే ఆటో అదుపు తప్పి బోల్తా పడింది.అక్కడే ఉన్న గ్రామస్తులు క్షతగాత్రులను కరకగూడెం ప్రభుత్వాసుత్రికి తరలించారు అక్కడ వారిని పరీక్షించిన వైద్యులు డా.కారం మధు మెరుగైన వైద్యం కోసం 108 వాహనంలో మణుగూరు ఏరియా ఆసుపత్రికి తరలించారు.ఇదిలా ఉండగా..సామర్థ్యానికి మించి ఆటోలో కూలీలు ప్రయాణించడం వల్లె ఆటో అదుపు తప్పి పల్టీ కొట్టిందని స్థానికులు చెబున్నారు..

## మహిళా పోలీస్‌స్టేషన్ ఏర్పాటు చేయాలి



వైరా ఏసిపికి వినతిపత్రం అందజేత

వైరా,జనవరి31,ప్రభాతవార్త: తెలంగాణ ఉద్యమకారుల జేఏసి వైరా ఆధ్వర్యంలో వైరాలో అర్బన్, రూరల్ ట్రాఫిక్ మహిళా పోలీస్‌స్టేషన్‌లను ఏర్పాటు చేయాలని, పోలీస్ సిబ్బందిని, కొరత లేకుండా భర్తీ చేయాలని, ట్రాఫిక్‌ను కంట్రోల్ చేయాలని, పెరుగుతున్న నగరానికి అనుగుణంగా పోలీస్ సేవలు విస్తృతం చేయాలని కోరుతూ వైరా ఏసిపికి మెమోరాండం ఇవ్వడం జరిగింది. వారు సానుకూలంగా స్పందించి ఇంకా అనేక సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైరా ఉద్యమ జేఏసి నాయకులు పూర్ణకంటి రామారావు, ఓర్సు శ్రీనివాసరావు, కంకణాల అర్జున్‌రావు, సంపసాల వరదరాజు, యలదండి బాబు, నల్లగట్ల బాబు, భూక్యా వెంకన్న, ఉద్యమకారులు పాల్గొన్నారు.




# జూనియర్ కళాశాలలో ఘనంగా కళాశాల వార్షికోత్సవ వేడుకలు

బూర్గంపహాడ్ ప్రభాతవార్త: మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా కళాశాల వార్షికోత్సవ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ముందుగా కళాశాల ప్రిన్సిపాల్ చిన్నా జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ చిన్నా మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమ శిక్షణతో కుడి ఉంటే చదువులో కూడా కచ్చితంగా రాణిస్తారు అని, ఇంటర్‌తో విద్యార్థి దశకి రాజ బాటలు పడతాయని, పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులు ఎక్కువ సమయం చదువుపై దృష్టి పెట్టి ఉత్తీర్ణులు కావాలని అన్నారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల సీనియర్ లెక్చరర్ సిహెచ్.నాగేశ్వరావు మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి మంచి నడవడికతో అడుగులు వేయాలని, చెడు వ్యసనాలకు దూరంగా




ఉండాలని, వాటికి అలవాటు పడితే జీవితానికే పెను ముప్పు అని, అదేవిధంగా విద్యార్థులు సెల్ ఫోన్‌లకు దూరంగా ఉండాలని అన్నారు. అనంతరం పలువురు అధ్యాపకులు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. కళాశాలలో విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ చిన్నాకి కళాశాల అధ్యాపకులు అందరూ కలిసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు ముకుందం, జి.శ్రీనివాస్, ఎన్ఎస్ కుమార్, మూర్తి, సాహితీ, జరీనా, రేష్మ, శివ, నరేష్, శ్రీలక్ష్మి, దీపిక లక్ష్మి, వారి కళాశాల అధ్యాపక బృందం కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## బెస్ ప్రిన్సిపాల్ అవార్డు గ్రహీతను సన్మానించిన పాకాల

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :



బెస్ట్ ప్రిన్సిపాల్ అవార్డును తీసుకున్న భద్రాచలం గిరిజన గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ ఎం.దేవదాస్‌ను ప్రముఖ ఐటీసీ పీఎస్‌పీడీ కాంట్రాక్టర్ పాకాల దుర్గాప్రసాద్ ఘనంగా సన్మానించారు. బుధవారం కాలేజీలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్‌ను ఆయన శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా పాకాల దుర్గాప్రసాద్ మాట్లాడుతూ .. గిరిబిడ్డల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రిన్సిపల్ దేవదాసును ఆయన అభినందించారు. ప్రిన్సిపాల్ చేస్తున్న సేవలను తాము ప్రత్యక్షంగా చూస్తున్నామని, ఇటువంటి ప్రిన్సిపాల్ దొరకడం గిరిబిడ్డల అదృష్టమని అన్నారు. ఎంతోమందిని ఇంజనీర్లుగా, డాక్టర్లుగా తీర్చిదిద్దిన ఘనత ప్రిన్సిపల్ దేవదాస్‌కే దక్కిందన్నారు. మునుముందు మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. రోటేరియన్, టీడీపీ నాయకులు ఎస్కే అజీమ్, వైస్ ప్రిన్సిపల్ సి.బసవకుమారి, సీనియర్ లెక్చరర్స్ కే.జ్యోత్స్న, పీ.వసంతకుమారి, ఆర్.శారద, కే.అరుణకుమారి, కే.దేవన్‌బాబు, జగన్మోహిని, జీవీఎల్, రాంబాబు, టీ.బాలయోగి, సీనియర్ అసిస్టెంట్ ఎస్.వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## తప్పిన పెను ప్రమాదం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో జామాయిల్ కర్రలతో అధిక లోడ్‌తో వస్తున్న ట్రాక్టర్ బోల్తా పడింది. ట్రాక్టర్ సమీపంలో వాహనాలు రాకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. భద్రాచలంలోని అతి ప్రధానమైన సెంటర్‌లో నిరంతరం వాహనాల రద్దీ బాగానే ఉంటుంది. కానీ ట్రాక్టర్ బోల్తా పడే సమయానికి చుట్టూపక్కల వాహనాలు లేకపోవడంతో 15 అడుగుల దూరంలో ఉన్న వాహనదారులు గుండెలపై చేతులేసుకున్నారు. వెంటనే స్పందించి ట్రాఫిక్ పోలీసులు కర్రలు పడిన చోటు బారికేడ్లను ఏర్పాటు చేసి ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడకుండా చర్యలు తీసుకున్నారు.

## అగ్నిప్రమాదంలో గొర్రెల కాపరుల వస్తువులు దగ్ధం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

మహబూబ్‌నగర్ నుండి గొర్రెలను మేపుకుంటూ పొట్టకూటి కోసం దుమ్ముగూడెం మండలంలో ఉంటున్న కొంతమంది గొర్రె కాపరుల వస్తువులు బుధవారం ప్రమాదవశాత్తు జరిగిన అగ్నిప్రమాదంలో కాలి బూడిద అయ్యాయి. వివరాలలోకి వెళితే మహబూబ్‌నగర్ జిల్లా నుండి 12 మంది గొర్రెల పెంపకం దారులు ఐటీవల తమ గొర్రెలను పెంపుకుంటూ దుమ్ముగూడెం మండలానికి చేరుకున్నారు. మండలంలోని మారుమూల గ్రామమైన పైడిగూడెం గ్రామశివారులో నివాసం ఏర్పరుచుకుని రోజువారీల గొర్రెలను మేపడానికి వెళ్ళారు. ఈ క్రమంలో వారు నివాసం ఉంటున్న ప్రదేశంలో ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం సంభవించి రగ్గులు, వంట సామాగ్రి, బట్టలు, అగ్నిప్రమాదంలో బూడిద అయ్యాయి. సుమారు రూ. 2వేల నగదు కూడా ఈ అగ్నిప్రమాదంలో కాలిపోయినట్లు బాధితుడు చంద్రయ్య, కృష్ణ, రామకృష్ణ ప్రభాతవార్తకు తెలిపారు.

## ఫోటోగ్రాఫర్స్ నూతన కమిటీ ఎన్నిక

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :




దుమ్ముగూడెం మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. ఆ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు ప్రకాష్, పంబన రామకృష్ణ, సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ములకపాడు గ్రామంలో దుమ్ముగూడెం మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా దుమ్ముగూడెం మండల అధ్యక్షుడిగా మడకం మహేంద్రనాథ్, కార్యదర్శిగా దరిశెట్టి రవి, కోశాధికారిగా శ్యామల రవివర్మలను ఎన్నుకున్నారు. ఎన్నికైన వారితో జిల్లా కమిటీ నాయకులు ప్రమాణస్వీకారం చేయించారు. నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షుడు మహేంద్రనాథ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ .. ఫోటోగ్రాఫర్స్ సమస్యలపై పోరాటాలు చేస్తామని, అసోసియేషన్ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ మూర్తి, వెంకటేశ్వర్లు, జాయింట్ సెక్రటరి పూదోట విజయ్‌కుమార్, వాగే చిన్నబాబు, పవన్‌కుమార్, పిలకా నాగేశ్వరరావు, మడకం శ్రీరామ్, కొర్సా సాయిరాం, పీ.సీతారాం, పీ.వెంకటేష్, అరుణ్‌సాగర్, ఎస్.బాలరాజు, సీహెచ్ వినయ్, అనిల్ తదితర ఫోటోగ్రాఫర్స్ పాల్గొన్నారు.

## పాయం, తుళ్లూరిలను సన్మానించిన తెలుగుదేశం పార్టీ, టీఎన్‌టీయుసీ

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

బుధవారం మణుగూరు డీవీ రాయల్ ఫంక్షన్ హాల్ నందు మహబూబాబాద్ పార్లమెంటు నాయకులు వాసిరెడ్డి చలపతి అధ్యక్షతన పినపాక శాసనసభ్యులుగా గెలుపొందిన పాయం వెంకటేశ్వర్లుకు పినపాక నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ తరపున సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గంలో అన్ని మండలాల నుండి తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొని వారిని సన్మానించారు. ఈ సందర్భంగా టీఎన్‌టీయుసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోటు రంగారావు మాట్లాడుతూ.. పినపాకలో పాయం వెంకటేశ్వర్లు గెలుపు కొరకు పినపాక నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సమిష్టిగా కృషి చేసిందని, నియోజకవర్గ అభివృద్ధి పాయం వెంకటేశ్వర్లుతో సాధ్యమని తెలియజేశారు. ఐటీసీ టీఎన్‌టీయుసీ అధ్యక్షులు కనకమెడల హరిప్రసాద్, పాయంని ప్రత్యేకంగా సన్మానించారు. తెలుగుదేశం పార్టీ బూర్గంపహాడ్ మండల అధ్యక్షుడు తాళ్లూరి జగదీశ్వరరావు, మణుగూరు మండల అధ్యక్షులు దొడ్డి కృష్ణ, పినపాక మండల అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు, కరకగూడెం మండల అధ్యక్షులు కమలాకర్, గుండాల మండల అధ్యక్షులు తోలెం సాంబయ్య, అశ్వాపురం మండల సెక్రెటరీ శివయ్య, తెలుగుదేశం నాయకులు కాకర్ల సత్యనారాయణ, కంచేటి వెంకటేశ్వర్లు, టీఎన్‌టీయుసీ నాయకులు కరి రాజేంద్రప్రసాద్, జీవన్ రెడ్డి, సంజీవరావు, చలపతి, నాగురవలి, బెల్లంకొండ భాస్కర్, పత్తి కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముస్లీం మైనార్టీ సంక్షేమ సమితి 5వ వార్షికోత్సవ వేడుకలు

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని బూర్గంపహాడ్ యాసీన్ మసీద్ నందు ముస్లీం మైనార్టీ సంక్షేమ సమితి 5వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకలకు సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మహమూద్‌ఖాన్ ముఖ్య అతిధిగా హాజరై, మాట్లాడుతూ .. గత ఐదు సంవత్సరాలుగా ముస్లీం మైనార్టీ సంక్షేమ సమితి జిల్లాలోని అన్ని మండలాలలో మంచి సేవా కార్యక్రమాలు చేస్తూ మైనార్టీలకు సేవలందిస్తూ అక్కడి అధ్యక్ష, కార్యదర్శులు ఇక ముందు భవిష్యత్తులో మరిన్ని మంచి సేవా కార్యక్రమాలతో ముందుకు సాగిపోవాలని పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా అధ్యక్షుడిగా కరకగూడెం మండలానికి చెందిన సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్‌ను నియమించడం జరిగింది. భద్రాచలం మండలంకు నూతన కార్యవర్గాన్ని నియమించారు. భద్రాచలం మండలంనకు నూతన కార్యవర్గాన్ని నియమించారు. భద్రాచలం మండల అధ్యక్షుడిగా ఎం.డీ.బాబాజీకి నియామకపత్రాన్ని అందజేశారు. బూర్గంపహాడ్ మండల అధ్యక్షుడు షేక్ సుభాని, షేక్ మీరా, షేక్ అఫ్రోజ్, షేక్ ఫారుక్, ఇమ్రాన్, ఖాదీర్, భద్రాద్రికొత్తగూడెం జిల్లా వివిధ మండలాల మైనార్టీ నాయకులు కరీంపాషా, సర్దార్, అహ్మద్, బషీరుద్దీన్, లతీఫ్, మదర్‌సాయిబు, అయుబ్‌ఖాన్, అంజుమ్, సుభాని, బాషా, పాషా, అధ్యక్ష, కార్యదర్శులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పార్లమెంట్‌లో కార్మికుల సమావేశాలపై చర్చించాలి

### -ఫిబ్రవరి 16న జాతీయ గ్రామీణ భారత్ బంద్ -సీఐటీయూ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో కార్మికులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై ప్రజాప్రతినిధులు చర్చించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కే.బ్రహ్మాచారి డిమాండ్ చేశారు. మండల పరిధిలోని ములకపాడు గ్రామంలో బుధవారం సీఐటీయూ ఆధ్వర్యంలో జరిగిన సమ్మె సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ .. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 16వ తేదీన జరగనున్న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం పదేండ్ల పాలనలో కార్మికుల చట్టాలపై చర్చ చేయలేదని ఆయన విమర్శించారు. కార్పొరేట్ అనుకూల విధానాలకు వత్తాసు పలుకుతున్న కేంద్ర ప్రభుత్వం కార్మికుల సమస్యలు గాలికి వదిలేసిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు కమలాదేవి, రమణ, కెల్లా ప్రకాష్, చింటూ, ధారావు సతీష్, అనంతరావు, సమ్మక్క, లక్ష్మీ, భద్రమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వంలో పంచాయతీలకు అధిక నిధులు : లింగాల కమల్‌రాజు






## ప్రస్తుత సర్పంచ్‌ల హయాంలోనే గ్రామాలలో పెద్ద ఎత్తున అభివృద్ధి

ఎర్రుపాలెం,జనవరి 31, (ప్రభాతవార్త) :

ఎర్రుపాలెం మండల పరిషత్ కార్యాలయం ఈ నెలతో సర్పంచుల పదవీకాలం ముగియడంతో వారికి సన్మానం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచులను సన్మానించారు. కేసీఆర్ దేశంలోనే ఎక్కడ లేని విధంగా తెలంగాణా రాష్ట్ర సర్పంచులకు అభివృద్దిదిన చేసే అవకాశం కల్పించారని, మీ సమయంలోనే ఎక్కువ శాతం సీసీ రోడ్లు, పల్లె ప్రకృతి వనాలు, దంపింగ్ యార్డులు, రైతు వేదికలు, డ్రైనేజీలకు పెద్ద ఎత్తున నిధులు విడుదల చేసి అభివృద్ధి మీ చేతుల మీదుగా జరిగే అదృష్టాన్ని కల్పించారని, భవిష్యత్తులో మరింత ఉన్నతస్థానంలో మీరందరూ ఉండాలని కోరుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దేవరకొండ శిరీష, జడ్పీటీసీ శీలం కవిత, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎమ్మార్వో ఉషా, శారద, ఎంపీటీసీలు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# మధిర





## యుటిఎఫ్ సమావేశాలు విజయవంతం చేయండి



బోనకల్, జనవరి 31, (ప్రభాతవార్త)

ఫిబ్రవరి 4 నుంచి నేలకొండపల్లిలో జరిగే యుటిఎఫ్ ఖమ్మం జిల్లా విస్తృత కమిటీ సమావేశాలను విజయవంతం చేయాలని కోరుతూ టిఎస్ యుటిఎఫ్ బోనకల్ మండల శాఖ ఆధ్వర్యంలో కేజీబీవీలో ఆహ్వాన పోస్టర్‌ను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టిఎస్ యుటిఎఫ్ బోనకల్ మండలాధ్యక్షులు బి.ప్రీతం, మండల ప్రధాన కార్యదర్శి గుగులోత్ రామకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ మరియు ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోరుతూ ఈనెల 4న జరిగే విస్తృత స్థాయి సమావేశంలో అనేక అంశాలు చర్చించి భవిష్యత్తు పోరాట కార్యక్రమాలు రూపొందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు. బోనకల్ మండల ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిసి వెల్ఫేర్ రాష్ట్ర నాయకులు లివింగ్‌స్టన్, మండల ఉపాధ్యక్షులు పి.గోపాలరావు, కోశాధికారి కె.రమేష్, ఎంసిఆర్ చంద్రప్రసాద్, పి.నర్సింహారావు, రాణి, కవిత, రత్నకుమారి, శైలజ, అన్నమ నాయుడు, శివకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచులకు ఘన సన్మానం-పలు గ్రామాల్లో పండుగ వాతావరణం

చింతకాని, జనవరి 31, (ప్రభాతవార్త)

సర్పంచుల పదవీకాలం ఐదు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మండల పరిధిలోని పాతర్లపాడు, లచ్చగూడెం, అనంత సాగర్, నాగులవంచ గ్రామాలకు చెందిన సర్పంచులు కాంద్ర పిచ్చయ్య, గురజాల రూప్లీ, నూతలపాటి మంగతాయమ్మ, ఆలస్యం



నాగమణిలను ఘనంగా సన్మానించారు.



గురువారం సర్పంచుల పదవీకాలం పూర్తవుతున్న నేపథ్యంలో బుధవారం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొని సర్పంచులతో పాటు గ్రామ పంచాయతీ పాలక వర్గాన్ని సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ పాలక మండలి వీడ్కోలు, విరమణ సభను ఏర్పాటు చేశారు. సభలో ఐదేళ్ల పదవీ కాలంలో సర్పంచులు అందించిన సేవలు గ్రామంలో చేసిన పనులు గ్రామాభివృద్ధి గురించి గుర్తు చేసుకున్నారు. సర్పంచుల పాలనలో పల్లె ప్రగతి ఎన్నో అభివృద్ధి పనులు జరిగాయని, ప్రత్యేకంగా కరోనా మహ్మారి వీరి పదవీ కాలంలోనే వచ్చిదని, ఆ సమయంలో సర్పంచుల సేవలు మరువ లేనివని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అనంతుల రమేష్, ఎంపిడిఓ తేలూరి శ్రీనివాసరావు, ఎంపిఓ మల్లెల రవీంద్ర ప్రసాద్, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు వివిధ



పార్టీల ముఖ్య బాధ్యులు, గ్రామస్తులు, మేధావులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆక్రమణదారులపై కఠిన చర్యలు తీసుకోవాలి



బోనకల్, జనవరి 31, (ప్రభాతవార్త)

కలకోట దళితవాడలో అక్రమంగా ఇళ్ల స్థలాలను ఆక్రమిస్తున్న అక్రమణదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో తహసీల్దార్ అనిశెట్టి పున్నం చందర్‌కు వినతి పత్రం అందజేశారు. సిపిఐ జిల్లా సమితి సభ్యులు తూము రోషన్ కుమార్, సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావులు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1960లో మధిర తాలూకాలో తుఫాన్ కారణంగా చెరువు లోతట్టు ప్రాంతంలో ఉన్నటువంటి కలకోట దళిత వాడను మెరక ప్రాంతానికి తీసుకు రావడం కోసం అప్పటి నాయకులు తూము ప్రకాశరావు, పైడిపల్లి వెంకటేశ్వరరావు, యంగల రాములు ఎనలేని కృషి చేశారన్నారు. అప్పటి నాయకులు కృషికి 24 ఎకరాలలో 364 ఇళ్ల స్థలాలను అప్పటి ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఆ తర్వాత ఇళ్ల స్థలాల్లో కలిగిన సమస్యలపై పలుమార్లు ఆనాటి తహసీల్దార్‌కు విన్నవించినట్లు తెలిపారు. కొంతమంది రాజకీయ ముసుగులో ఆక్రమణదారులు అడ్డదారిలో తప్పులు పత్రాలు సృష్టించి సామాన్యులను వేధింపులక గురి చేస్తూ గ్రామంలో ఘర్షణ వాతావరణం సృష్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కావున ఇటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని గ్రామంలోని ఇళ్ల స్థలాలు ఆక్రమణకుగురి కాకుండా ప్రభుత్వ అధికారులు వెంటనే మౌలిక వసతులు కోసం నిరుపేదల, దళితుల అభ్యున్నతి కోసం కృషి చేయాలని సిపిఐ మండల సమితి డిమాండ్ చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఆకెన పవన్, సిపిఐ నాయకులు మాతంగి జనార్దన్‌రావు, మాతంగి రాములు, యంగల కృష్ణ, యంగల సంతోషం తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో ప్రజలందరికీ మంచినీరు

కామేపల్లి, జనవరి 31 (ప్రభాతవార్త):

వేసవిలో ప్రజలందరికి మిషన్ భగీరథ నీటిని అందించడం జరుగుతుందని ఎంపీపీ బానోత్ సునీత, ఎంపీడీవో కుడుముల విజయభాస్కర్‌రెడ్డి, తహశీల్దార్ సిహెచ్ సుధాకర్ అన్నారు.కామేపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంలో వారు పాల్గొని ప్రసంగించారు.అందుకు సంబంధించిన అన్ని చర్యలను తీసుకుంటున్నట్లు తెలిపారు.అర్హులైన వారందరికీ అభివృద్ధి సంక్షేమ ఫలాలను అందించడం జరుగుతుందన్నారు. మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరచడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నట్లు వివరించారు.ఫిబ్రవరి 1 నుండి పంచాయితీలలో ప్రత్యేక అధికారులు, పంచాయితీ కార్యదర్శులతో పరిపాలన సాగించడం జరుగుతుందన్నారు. అందుకు సంబంధించిన అన్ని చర్యలను ఇప్పటికే పూర్తి చేసిన్నట్లు వెల్లడించారు.తొలుత అన్ని ప్రభుత్వ శాఖల పనితీరును సమీక్షించారు.ప్రగతి నివేదికలను పరిశీలించారు.5ఏళ్ళ పదవీ కాలాన్ని పూర్తి చేసుకున్న మండల పరిధిలోని సర్పంచులను శాలువా కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించి వారి సేవలను కొనియాడారు.ఈ సమావేశంలో మిషన్ భగీరథ గ్రిడ్ ఏఈఈ ఎం.చిరంజీవి, ఇంట్రా ఏఈఈ పి.సతీష్, ఏవో బి.తారాదేవి, సీడీపీవో ఎన్.దయామణి, సూపర్‌వైజర్‌లు వి.లలితమ్మ,మండల పరిషత్ ఇన్‌చార్జీ పర్యవేక్షకులు మైలవరపు సాంబశివరావు, డాక్టర్ ఎన్.చందన, సీహెచ్‌వో సుధారాణి, హెచ్‌ఈవో బి.దూప్‌సింగ్, ఆర్అండ్‌బి ఏఈ వరప్రసాద్‌రావు, ఏపీవో శ్రీరాణి,ఆర్ఐ సక్రు, పశువైద్యాధికారి డాక్టర్ గోపికృష్ణ, ట్రాన్స్ కో ఏఈ ఎన్.శ్రీనివాసులు, ఏఈవో శ్రీకన్య, ఎంపీటీసీలు గుగులోత్ గట్టు, సునీత, ఏపూరి హేమమాలిని,



మల్లెంపాటి నర్సింహారావు, వైస్ ఎంపీపీ అజ్మీర విజయలక్ష్మీ, మాలోతు శంకర్‌నాయక్, సర్పంచులు అజ్మీర అర్జున్, కొడెం సులోచన, లకావత్ సునీత, మూడు దుర్గాజ్యోతి, జె.లూసీ,డి.రామ్‌జీనాయక్, జర్పుల రామారావు, మాలోత్ రామచందర్, మిషన్ భగీరథవర్క్ ఇన్స్‌పెక్టర్ అంజమ్‌రాజు, వార్డెన్లు వేణు, బి.వసంతతదితరులు పాల్గొన్నారు. సమావేశంలో ప్రజా ప్రతినిధులు మండలంలో మద్యంను అధిక ధరలకు విక్రయిస్తుండటం పట్ల ఎక్సైజ్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.ధరలను నియంత్రించాలని డిమాండ్ చేశారు.లేని యెడల ఆందోళనలను నిర్వహిస్తామని హెచ్చరించారు.

## దాడిచేసి గాయపర్చిన కేసులో నలుగురికి జైలుశిక్ష,జరిమాన

మరిపెడ,జనవరి31,(ప్రభాతవార్త)

మండలంలోని ఆముదాల గడ్డ తండాకు చెందిన నలుగురికి తొర్రూరు జూనియర్ సివిల్ జడ్జి మట్ట సరిత ఏడాది శిక్షతో పాటు జరిమానా విధించినట్లు ఎస్సై తాహెర్‌బాబా తెలిపారు. బుధవారం ఆయన తెలిపిన వివరాల ప్రకారం2016లో ఆముదాల గడ్డతండాలో చెనులో ఉన్న వేపచెట్టును నరికిన విషయంలో ఆముదాల గడ్డతండాకు చెందిన మాలోతు తులస్య, జగన్, కస్య, సింగన్న, శంకర్‌లకు గొడవ జరుగగా ఆముదాల గడ్డ గ్రామానికి చెందిన మాలోతు తులిస్య 2016లో మరిపెడ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అప్పటి ఎస్సై జి.బాబులాల్ కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేయగా కోర్టులో సాక్ష్యాదారాలను ప్రవేశపెట్టి పబ్లిక్ ప్రాసిక్యూటర్ డి.గణేష్ ఆనంద్ వాదించారు. కేసు పూర్వాపరాలు పరిశీలించిన జడ్జి మట్ట సరిత ఎ1గా మాలోతు జగన్, ఎ2గా మాలోతు కస్య, ఎ3గా మాలోతు సింగన్న, ఎ4గా మాలోతు శంకర్‌లకు ఏడాది జైలుశిక్షతో పాటు ఒక్కొక్కరికి రూ.1000 జరిమానా విధిస్తూ తీర్పు ప్రకటించారు. కోర్టు కానిస్టేబుల్ రామ్‌నారాయణను, డిఎస్పి వెంకటేశ్వరాబాబు, సిఐ రాజు, ఎస్సై తాహెర్‌బాబాలు అభినందించారు.




# ఘనంగా సర్పంచ్ పాలకవర్గం సభ్యులకు సన్మానం

బూర్గంపహాడ్ ప్రభాతవార్త: గ్రామాన్ని అభివృద్ధిలో ముందంజలో సర్పంచ్ సిరిపురం స్వప్న ఉంచారని వక్తలు కొనియాడారు. మండల కేంద్రంలోని స్థానిక బూర్గంపహాడ్ గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో ఈవీఓ సమ్మయ్య అధ్యక్షతన బుధవారం సర్పంచ్ పాలకవర్గ సభ్యులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, పలు పార్టీల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సర్పంచ్ గ్రామపంచాయతీ నిధులను పాలకవరగనం సహకారంతో సక్రమంగా ఖర్చు చేశారని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధిలో భాగంగా మౌలిక సదుపాయాలైన సీసీ రోడ్లు, కల్వర్టులు, డ్రైనేజ్ మంచినీటి సదుపాయం ఏర్పాటు చేయడంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారని తెలిపారు. కరోనా సమయంలో వరదల సమయంలో సర్పంచ్ సేవలు మరువ లేమని గుర్తు చేశారు. పాలకవర్గ సమిష్టి కృషితోనే గ్రామ అభివృద్ధి జరిగిందని అన్నారు.



అనంతరం పలువురు వార్డు సభ్యులు మాట్లాడుతూ.. తమ పాలకవర్గం హయాంలో గ్రామంలో మంచి పనులు చేశామని, సర్పంచ్‌తో తమకు ఎటువంటి విభేధాలు లేకుండా సమన్వయంతో సమిష్టిగా అభివృద్ధి పనులు చేశామని పేర్కొన్నారు. అనంతరం సర్పంచ్ సిరిపూర్ స్వప్న మాట్లాడుతూ.. ఈ ఐదేళ్ల పదవీకాలంలో తాను అభివృద్ధి పనులకు పాలకవర్గం సహకారం గ్రామస్తుల సహకారం వలనే సాధ్యమైందని అన్నారు. కరోనా సమయంలో గ్రామపంచాయతీ సిబ్బంది, ఈవో మండల అధికారులు, ప్రజాప్రతినిధుల సహకారంతో హెల్త్ డిపార్ట్మెంట్ వారు చేసిన సేవలు వలనే తమకు మంచి పేరు వచ్చిందని అన్నారు. వరదల సమయంలోనూ పారిశుద్ధ పనుల్లో గ్రామ పంచాయతీ సిబ్బంది త్వరితగతిన పూర్తి చేయడం వల్లనే మంచి ఫలితాన్ని సాధించమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వివేక్ రామ్, ఎంపీఓ సునీల్ శర్మ, పీఆర్ఏఈ వెంకటేశ్వరరావు, గ్రామ పెద్దలు, పలు పార్టీల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎస్సైకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సీపీఐ నేతలు

చంచుపల్లి ప్రభాతవార్త:



చంచుపల్లి ఎస్ఐకి పుట్టినరోజు సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దుర్గారాశి వెంకన్న, చుంచుపల్లి మండల సెక్రెటరీ వాసిరెడ్డి మురళి, మాజీ ఎంపీటీసీ బాధవత్ వెంకన్న, ఎన్‌కే నగర్ ఉపసర్పంచ్ మహేష్ తదితరులు ఎస్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## 57మంది స్టాఫ్ నర్సుల నియామకం

### -జిల్లా అదనపు కలెక్టర్ పర్మర్ పింకేశ్‌కుమార్

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : రాష్ట్రస్థాయిలో వైద్య ఆరోగ్యశాఖ ప్రకటించిన స్టాఫ్‌నర్సుల నియామక ప్రక్రియలో భాగంగా జనగామ జిల్లాలో 57మంది అభ్యర్థులు ఎంపికయ్యారు. ఈ మేరకు రెండు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పర్మర్ పింకేశ్‌కుమార్ కలెక్టరేట్ కార్యాలయంలో ఈ బస్సులను జెండా ఊపి ప్రారంభించారు. హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో జరిగే కార్యక్రమంలో నియామక పత్రాలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అందచేయనున్నారు. డీఎంహెచ్‌వో శ్రీదేవి,ప్రోగ్రాం ఆఫీసర్లు, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ పరిశుభ్రత ప్రతీ ఒక్కరి బాధ్యత

### -అదనపు కలెక్టర్ పర్మర్ పింకేష్‌కుమార్

జనగామ టౌన్, జనవరి 31 ప్రభాతవార్త : జనగామ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పర్మర్ పింకేష్‌కుమార్ అన్నారు. బుధవారం జనగామ పట్టణంలోని కుర్మవాడ 21, 23వార్డులలో శానిటేషన్ పనులను పరిశీలించారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ మాట్లాడుతూ నెహ్రూపార్కువద్ద ఉన్న శ్మశానవాటికలో గల చెత్తను తొలగించాలని తెలిపారు. రోడ్లపై మూత్రవిసర్జన చేస్తున్న వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. అలాగే వారికి రూ.500 ఫెనాల్టీ విధించారు. ఈ మేరకు టాయిలెట్లను ఉపయోగించాలని ప్రజలందరిని కోరారు. అదేవిధంగా పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం అంబేద్కర్‌నగర్‌లోని నర్సరీలను, పట్టణ ప్రకృతి వనాలను పరిశీలించారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన కడియం

రఘునాథపల్లి, జనవరి 31 ప్రభాతవార్త :



మండలంలోని ఖిలాషాపురం గ్రామానికి చెందిన అల్లిబిల్లి నర్సయ్య తండ్రి వెంకటయ్య ఇటీవల అనా రోగ్యంతో మృతిచెందగా ఆయన మరణవార్త తెలుసుకున్న స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి బుధవారం ఖిలాషాపురం గ్రామానికి చేరుకొని మృతుడి కుటుంబాన్ని పరామర్శించి మృతుడు వెంకటయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. పరామర్శించిన వారిలో బీఆర్ఎస్ పార్టీ జనగామ జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యుడు రామజోగు రాంబాబు, జిల్లా జడ్పీటీసీల ఫోరం అధ్యక్షుడు బొల్లం అజయ్, సీనియర్ నాయకులు చెంచు రమేష్, కావటి యాదగిరి, దూడల యాదగిరి, పాక్స్ డైరెక్టర్ జిట్టే వీరస్వామి పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లి ఆలయానికి రూ.25వేలు విరాళం అందించిన గుడివంశీధర్‌రెడ్డి

లింగాలఘణపురం, జనవరి 31 ప్రభాతవార్త :



లింగాలఘణపురం మండలం ఏనెబావి గ్రామానికి సంబంధించిన ముదిరాజ్ కులదైవం అయిన పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి సహాయంకోరగా బీఆర్ఎస్ రాష్ట్ర యువనాయకులు, జడ్పీటీసీ గుడివంశీధర్‌రెడ్డి విరాళంగా రూ.25వేలు అందచేశారు. ఈసందర్భంగా జడ్పీటీసీ వంశీధర్‌రెడ్డిని కలిసిన వారిలో ఉపసర్పంచ్ పుట్ట సిద్దులు, ఇట్టబోయిన మహేందర్, పొన్నం పరమేష్, ఇట్టబోయిన కనకయ్య, పొన్నం రమేష్, ఇట్టబోయిన కమలాకర్, పొన్నం శేఖర్, ఇట్టబోయిన కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగి విరమణ జీవితంలో ఓ భాగమే

రఘునాథపల్లి, జనవరి 31 ప్రభాతవార్త : మానవ జీవనంలో ఉద్యోగి విరమణ అనేది ఒక భాగమేనని రఘునాథపల్లి మండల నోడల్ ఆఫీసర్ రఘునందన్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని ఖిలాషాపూర్ ఉన్నత పాఠశాలలో గత దశాబ్ద కాలంగా పైగా ఆఫీస్ సబార్డినేట్‌గా విధులు నిర్వహిస్తున్న బండ్ల జాన్‌పదవీ విరమణ సమావేశంలో స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎ.శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రభుత్వ ఉద్యోగంలో చేరేముందు ఎంతటి ఆనందంగా ఉంటామో విరమణ సమయంలో అంతకంటే ఎక్కువ బాధకలిగించే సంతోషం పట్టలేని దుఃఖంతో ఎవరైనా ఇంటికి వెళ్లాలిసనందేనని, ఇది మన జీవితంలో ఒక భాగమేనని సూచించారు. వివిధ వక్తల ప్రసంగాలు, విద్యార్థుల ఆటపాటలతో వీడ్కోలు సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మండల పీఆర్‌టీయు అధ్యక్షుడు పరిపూర్ణచారి, లక్ష్మీ, శ్యామ్‌రావు, భగవాన్‌రెడ్డి, రమేష్, లింగమూర్తి, సుజాత, అలకనంద, ఫాతిమా, మాధవిలత, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## నూతన జీపీ భవనం ప్రారంభించిన ఎంపీపీ

పాలకుర్తి, జనవరి 31 ప్రభాతవార్త :



పాలకుర్తి మండలం గుడికుంట్ల తండాలో రూ.22లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనానిన గ్రామసర్పంచ్ క్రాంతి యాకూబ్‌లతో కలిసి ఎంపీపీ నల్లా నాగిరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు వీరమనేని యాకాంతరావు, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు మాటూరి యాకయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, మండల కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ నాయకులు, సేవాలాల్ చారిటబుల్ ట్రస్టు అధ్యక్షులు మహేందర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ పాలకవర్గాన్ని సన్మానించిన సర్పంచ్‌స్వామి

బచ్చన్నపేట, జనవరి 31 ప్రభాతవార్త :



మండలంలోని వంగ సుదర్శన్‌రెడ్డి నగర్ గ్రామపంచాయతీ పాలకవర్గాన్ని బుధవారం జీపీ ఆవరణంలో ఉపసర్పంచ్, వార్డుసభ్యులు, ఏఎన్ఎం, అంగన్‌వాడీ టీచర్, లైన్‌మెన్, ఆశావర్కర్లను సన్మానించారు. అనంతరం గ్రామ సర్పంచ్ కోనేటి స్వామి మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన గ్రామపంచాయతీ రాష్ట్రస్థాయిలో ఒకటి జిల్లాస్థాయిలో ఒకటి మండలస్థాయిలో మూడు అవార్డులు అందుకోవడం జరిగిందన్నారు. నాడు జరిగిన పల్లెప్రగతి కార్యక్రమంలో జిల్లాలో ఆదర్శ గ్రామంగా ఎంపిక కావడం జరిగిందని, నాటినుంచి నేటి వరకు ఎలాంటి కార్యక్రమం పిలుపునిచ్చానా వెన్నంటి ఉండి ప్రతీ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన పాలకవర్గానికి అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఉపసర్పంచ్ చవాన్ నరేష్, వార్డుసభ్యులు కృష్ణవేణి, అనసూయ రాజు, రజిత, ఏఎన్ఎం ఫణిత, అంగన్‌వాడీ టీచర్ హాజీర సీఏలు సిద్దేశ్వరి, గోవిందా సుందర్‌రెడ్డి, సత్యనారాయణ, కళ్యాణం ధనంజయ్‌కుమార్, జిట్ట శ్రీకాంత్, భానుకుమార్, రాములు, రామచంద్రం, అన్వర్ పాల్గొన్నారు.

# పంచాయతీ సర్పంచ్‌లకు ఘన సన్మానం

అశ్వాపల్లి జనవరి31 (ప్రభాతవార్త):
మండలకేంద్రంలో 12 గ్రామపంచాయితీల సర్పంచుల పదవికాలం జనవరి 31 వ తారీఖున ముగియడంతో మండల పరిషత్ కార్యలయంలో ఎంపీడీఓ రామారావు,ఎంపీపీ కొండ్రు మంజుభార్గవి,జెడ్పీటీసీ కొమరంహనుమంతు వైస్ఎంపిపి రేసుఎల్లయ్య ఆధ్వర్యంలో సర్పంచులకు బుదవారం ఘణ సన్మానం చేశారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సర్పంచులకు పదవికాలం పూర్తిఅవడంతో ప్రతి ఒక్కరికి బాదకరంగానే ఉందని ఎందుకంటే గత సర్పంచుల పరిపాలనకు ఇప్పుడు 5 సంవత్సరాల పరిపాలన చేసిన సర్పంచులకు అబివృద్ది పరంగా తేడా ఉందని వారన్నారు. ఈ 5 సంవత్సరాల పరిపాలనలో రాష్ట్రప్రభుత్వం పంచాయితీలకు ఇచ్చిన పనులను సర్పంచులు భాధ్యతరహితంగా భూజానా వేసుకోని రోడ్లకు ఇరువైపున నాటిచెట్లు గ్రామాని అలంకారంగా ప్రకృతి వణంలో గ్రామాలుగా ఉన్నాయని వారన్నారు.డంపింగ్ యాడ్లు పల్లెప్రకృతి వనాలు,వైకుంటథామాలు,రైతువేదికలు,గ్రామాల లో వేసిన సీసీరోడ్లు,ఇంకా ఎన్నో అబివృద్ది పనులు ప్రజలతో అదికారులతో ప్రభుత్వంచే మెప్పు పొందారు మాయదారి మహ్మారి కరోనా



సమయంలో సర్పంచులు చేసిన కష్టం ప్రజలందరికి తెలుసునని వారు అన్నారు. అభివృద్ది పనులకు సర్పంచులు అప్పు చేశారని ఆ అప్పులు మిగిలి ఉన్నాయని అది బాదకర విషయమేనని .అందరు మెప్పుపొందిన సర్పంచులు ఈ మండలంలో కూడ ఎలాంటి అవినీతి మరక లేకుండా కష్టపడి ప్రజలకు మంచేచేశారు తప్ప అప్పులగా మిగిలిపోయారని వారు అప్పులను ప్రభుత్వం గుర్తించి వారికి ఇవ్వాలని సర్పంచులు పదవినుండి దూరమైనారే తప్ప మీరు చేసిన అభివృది పనులు ప్రజలు మిమ్మల్ని శిర కాలం వరుకు గుర్తు పెట్టుకుంటారని గుర్తుంటారని సర్పంచులు చేసిన శ్రమని,సేవని మండల ప్రజలందరికి తెలుసునని వారన్నారు.ఏదిఏమైనా మండలంలో సర్పంచులు 5 సంవత్సరాలు మాతో ఉండి మాతో కలిసి కష్టసుకాలలో పాలుపంచుకోని ఈ రోజుతో సర్పంచుల పదవికాలం ముగియడంతో ఆందరికి భాదకరంగానే ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నామని ప్రభుత్వం కాల పరిమితి వరకే పని చేసే బాధ్యత ప్రజాప్రతినిదులకు ఉంటుందని ఇక ముందు ప్రజలకు అవసరమై ఉన్నతపదవులు చేపట్టాలని మనస్పూర్తిగా కోరుకుంటు వారికి దన్యావాదాలు తెలపుతున్నామని వారన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ రతీష్ ఎంపీఓ శ్రీనువాస్‌రావు డీటి అనూష సర్పంచుల సంఘం అధ్యక్షుడు శంకర్‌బాబు, కార్యదర్శులు, సర్పంచులు ఎంపిటీసీ సత్యవతి పాల్గొన్నారు.







## ఐదేళ్ల పదవీకాలం సంతృప్తినిచ్చింది

-సర్పంచ్‌లను సత్కరించిన ఉద్యోగులు, ఉపాధ్యాయులు

ములకలపల్లి, జనవరి 31 (ప్రభాతవార్త) :



సర్పంచ్, ఉపసర్పంచ్, పాలకవర్గం పదవీకాలం పూర్తవడంతో బుధవారం మండల పరిధిలోని తాళ్లపాయ సర్పంచ్ బైటి రాజేష్, ఉపసర్పంచ్‌తో పాటు మండల పరిధిలోని సీతాయిగూడెం పంచాయతీ సర్పంచ్ కారం సుధీర్‌లను ఉద్యోగులు, సిబ్బంది, ఉపాధ్యాయులు వేర్వేరుగా సత్కరించారు. తొలుత బైటి రాజేష్, పాలకవర్గాన్ని సత్కరించగా సీతాయిగూడెంలో సర్పంచ్ కారం సుధీర్‌ను గ్రామానికి చెందిన ఉపాధ్యాయులు శాలువా, మెమోంటోలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయా సర్పంచ్‌లు మాట్లాడుతూ ఐదేళ్ల పదవీకాలం తమకు పూర్తి సంతృప్తిని ఇచ్చిందని, ప్రజాసేవలో తమ పాత్ర ఉండటం ఎంతో గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు, అంగన్‌వాడీ, ఆశాలు, టీచర్లు, ఆరోగ్యశాఖ అధికారులు, ఏఐటీయూసీ మండల కార్యదర్శి యూసఫ్, పెసా కార్యదర్శి వగ్గెల వీరాస్వామి, ఉపాధ్యక్షుడు బైటి చిరుమప్ప, పోస్ట్‌మాస్టర్ తిలక్, కరెంటు లైన్‌మెన్ సతీష్, ముత్తేష్, మిషన్ భగీరథ పంపు ఆపరేటర్లు, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రైవేట్ స్కూల్ టీచర్‌పై దాడి

మణుగూరు క్రైమ్, ప్రభాతవార్త, జనవరి 31 :



మణుగూరు పట్టణంలో ప్రైవేటు టీచర్‌పై సైకో దాడికి పాల్పడ్డాడు. వివరాలు ఇలా ఉన్నాయి. ములుగు జిల్లా రాజుపేట గ్రామానికి చెందిన మైపా శంకర్ అనే ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయుడు బుధవారం మణుగూరులోని ఓ ప్రైవేటు పాఠశాలకు వస్తుండగా మార్గమధ్యలో మణుగూరు పట్టణంలోని సురక్షా బస్టాండ్ వద్ద సైకో విచక్షణారహితంగా వెనుకాలనుండి దాడి చేసి తీవ్రంగా గాయపరిచి పారిపోయాడు. అడ్డుకున్నవారిపై కూడా మరికొంతమందిపై కూడా దాడికి పాల్పడ్డాడు. ఈ దాడిలో గాయపడిన శంకర్‌ను స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స నిర్వహించారు. అనంతరం బాధితుడు మణుగూరు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల అమలుపై ప్రజలకు నమ్మకం పోయింది

-మరోసారి మోడీ ప్రభుత్వం

-మాజీ ఎమ్మెల్సీ ఎన్.రామచందర్ రావు

కొత్తగూడెం (ప్రభాతవార్త):



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీలను అమలు చేసే పరిస్థితి లేదని, వారి పట్ల ప్రజల్లో నమ్మకం పోయిందని మాజీ ఎమ్మెల్సీ ఎన్.రామచంద్రరావు అన్నారు. బుధవారం భద్రాద్రికొత్తగూడెం బీజేపీ జిల్లా కార్యాలయంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు కేవీ రంగా కిరణ్ అధ్యక్షతన జరిగిన నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా ఫిబ్రవరి 10 నుండి విజయ సంకల్ప యాత్ర పేరుతో బస్సు యాత్రలు నిర్వహించి పార్లమెంటు వారిగా ప్రజలను కలుసుకో నున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, మరో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, మహబూబాబాద్ పార్లమెంట్ కన్వీనర్ ముస్కు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చింతలచెరువు శ్రీనివాసరావు, తాటిపాముల ఐలయ్య, అసెంబ్లీ కన్వీనర్‌లు, కో కన్వీనర్లు, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ తీర్థం పుచ్చుకున్న తాండ్ర వినోద్‌రావు

-బీజేపీ నేతల్లో నూతన ఉత్సాహం

కొత్తగూడెం (ప్రభాతవార్త):





తాండ్ర వినోద్‌రావు ఢిల్లీలో బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి సమక్షంలో బీజేపీ పార్టీలో జాయిన్ అయ్యారు. ఆయన వెంట బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటెల రాజేందర్ పాల్గొన్నారు. అనంతరం తరుణ్ ఛుగ్‌ని, సునీల్ బన్సల్‌ని మర్యాదపూర్వకంగా కలిసారు. వినోద్‌రావు ప్రస్తుతం ఏకలవ్య ఫౌండేషన్ డైరెక్టర్‌గా, కేవీకే మెడ్ చైర్మన్‌గా పని చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కిషన్ రెడ్డి నాయకత్వంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బీజేపీ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, జాతీయ అధ్యక్షులు నడ్డ నాయత్వంలో, నరేంద్ర మోడీ నాయకత్వంలో బీజేపీ పార్టీ తిరుగులేని శక్తిగా ఎదుగుతుందని, క్రమశిక్షణ గల సైనికునిగా పనిచేస్తాను అని తెలియజేశారు. భవిష్యత్‌లో పార్టీ ఏ బాధ్యత ఇచ్చిన క్రమశిక్షణ గల కార్యకర్తగా పనిచేస్తానని అన్నారు. తాండ్ర వినోద్‌రావు చేరికతో కొత్తగూడెం బీజేపీ నేతల్లో నూతనోత్సాహం నెలకొంది.

## ఆర్టీసీ బస్సులో గంజాయి పట్టివేత

జూలూరుపాడు (ప్రభాతవార్త):



మండల కేంద్రమైన జూలూరుపాడులో బుధవారం పోలీసులు వాహన తనిఖీ చేస్తుండగా భద్రాచలం నుండి హైదరాబాద్ వెళుతున్న భద్రాచలం డిపోకు చెందిన ఆర్టీసీ బస్సులో సుమారు 20 కేజీల గంజాయి పట్టుబడింది. రెండు బ్యాగుల్లో ఉన్న గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను గుర్తించేందుకు విచారణ చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## మాలలు హక్కుల సాధన కోసం కలిసి రావాలి

-మాలమహానాడు రాష్ట్ర కార్యదర్శి పప్పుల జాన్

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 31 :



మాలలు హక్కుల సాధన కోసం కలిసి రావాలని మాలమహానాడు రాష్ట్ర కార్యదర్శి పప్పుల జాన్ అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు పట్టణంలోని మౌనికా రెస్టారెంట్ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించిన పినపాక నియోజకవర్గం మాలమహానాడు ముఖ్యకార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు అందరికి అందేలా ప్రతి ఒక్కరికి ఉపయోగపడేలా హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాడాలన్నారు. త్వరలోనే నియోజకవర్గం స్థాయిలో సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జి.వెంకటరమణ, వి.అశోక్, డి.కృష్ణ, ఎన్.పార్వతి, వి.నరేష్, మార్క్అంటోనీ, కె.బాబురావు, కె.విల్సన్, జి.వినోద్, డి.యేసురత్నం, ఎం.యేసు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## చెరువులో మృతదేహం లభ్యం

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 31 :

మణుగూరు మండలంలోని రైల్వేస్టేషన్ సమీపంలోని ఓ చెరువులో బుధవారం గుర్తుతెలియని మృతదేహం లభ్యమైంది. చెరువులో మృతదేహం తేలి ఉండటంతో స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించడంతో మణుగూరు ఎస్సై శ్రీనివాస్ వెంటనే సిబ్బందితో వెళ్లి చెరువులో ఉన్న మృతదేహాన్ని బయటకు తీశారు. మృతుడి ఒంటిపై బ్లూ షర్ట్, జీన్స్ ప్యాంట్ ఉన్నాయని ఎవరికైనా వివరాలు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందజేయాలని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్ల ఆయన తెలిపారు.

# మల్టీ డిపార్ట్‌మెంట్ సదస్సులు

**-ఈ నెల 5 నుండి 10 వరకు సమావేశాలు**

**-మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్**



**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 31 :** సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో మల్టీడిపార్టుమెంట్ సదస్సులు నిర్వహించనున్నట్లు ఏరియా జీఎం దుర్గం రామచందర్ తెలిపారు. ఆయన బుధవారం మణుగూరు ఏరియా అధికారులతో మల్టీడిపార్టుమెంట్ సదస్సులపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ నెల 5 నుండి 10 వరకు ఏరియాలోని అన్ని గనులు, డిపార్టుమెంట్లలో మల్టీడిపార్టుమెంట్ సభ్యులు సదస్సులు నిర్వహిస్తారని ఈ సమావేశాలు ఆయా గనుల డిపార్టుమెంట్ల అధికారులతోపాటు ఉద్యోగులు, యూనియన్ల ప్రతినిధులు పాల్గొని కంపెనీకి సంబంధించిన పలు అంశాలపై జరుగుతుందన్నారు. ముఖ్యంగా ఏరియా టార్గెట్, వెల్ఫేర్, కంపెనీ బాగోగులు, లాభనష్టాలపై చర్చించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఏరియా అధికారులు ఈసం కృష్ణయ్య, డి.వెంకటేశ్వర్లు, సలగల రమేష్, ఎం.నర్సిరెడ్డి, మేరీ కుమారి, అనురాధ, జె.శ్రీనివాస్, సింగు శ్రీనివాస్, అబ్దుల్ షబ్బీరుద్దీన్, బాబుల్ రాజ్‌లు పాల్గొన్నారు.

**మణుగూరు ఏరియా మల్టీడిపార్టుమెంట్ టీమ్ వీరే...**

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా మల్టీడిపార్టుమెంటు టీమ్ సభ్యులుగా ఏరియా అధికారులు 6గురు ఏరియా అధికారులు అవగాహన సదస్సులు నిర్వహించనున్నారు. ఈ కమిటీ సభ్యులుగా ఏరియా జీఎం దుర్గం రామచందర్, ఎస్వోటూ జీఎం ఈసం కృష్ణయ్య, ఏజీఎం(ఈఅండ్ఎం) ఎం.నర్సిరెడ్డి, డీజీఎం (పర్సనల్) ఎస్.రమేష్, డీజీఎం(ఎఫ్అండ్ఏ) ఎం.అనురాధ, డీజీఎం(ఐఈడీ) కె.వెంకట్రావులు ఉన్నారు. ఈ నెల 5నుండి 10 వరకు మల్టీడిపార్టుమెంట్ సదస్సులను ఆయా గనులు, డిపార్టుమెంట్‌లో ఏర్పాటు చేసి కంపెనీకి సంబంధించిన అంశాలపై చర్చించనున్నారు. ఈ నెల 5న ఎస్ఎంఎస్, కేపీయూజీ మైన్, 6న పీకేఓసీ, 8న పీకేఓసీ-4, 9న కేసీహెచ్‌పీ, 10న ఏరియా వర్క్‌షాపు, జీఎం ఆఫీసు, డిపార్టుమెంట్ సదస్సులు నిర్వహించనున్నారు.



## పథకాల లబ్దిని గిరిజనులకు అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలి

**ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై కలెక్టర్ సమీక్ష సమావేశంకు హాజరైన భద్రాచలం ప్రాజెక్టు అధికారి ప్రతీక్‌జైన్**



**ఖమ్మం, జనవరి 31, ప్రభాతవార్త :** గిరిజనుల అభ్యున్నతికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ పథకాల లబ్దిని సక్రమంగా గిరిజనులకు అందేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ సంబంధిత శాఖల అధికారులను బుధవారం ఆదేశించారు. నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ, భద్రాచలం ప్రాజెక్టు అధికారి ప్రతీక్‌జైన్‌తో కలిసి సీఎం గిరివికాసం, ప్రధానమంత్రి ఆది ఆవాస్ గ్రామయోజన, ట్రైకార్ పథకాలు, ఆర్‌వోఎఫ్ఆర్ (డిఎల్‌సి) పరిధిలో వివిధ అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... పీఎంఏఏజివై పథకంకు మొదటి దశ రూ. 2కోట్లతో మంజూరు చేసిన ఇంజనీరింగ్ మరమ్మత్తుల పురోగతిపై వివరాలను తెలుసుకొని మిగులు వేగవంతం త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. 2వ దశకు సంబంధించి రూ. 2కోట్ల 40లతో చేపట్టనున్న ప్రతిపాదిత పనుల నిమిత్తం ఆయా శాఖల వారీగా వివరాలను సమీక్షించారు. గిరిజనుల ఆర్థిక స్వావలంభన కొరకు ట్రైకార్ పథకం క్రింద 2020-21 ఆర్థిక సంవత్సరంకు సంబంధించి యూనిట్ల స్థిరీకరణలో పెండింగ్ యూనిట్లపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే పూర్తి చేయాలన్నారు. ఆర్‌వోఎఫ్ఆర్‌కు సంబంధించి కొణిజర్ల, సింగరేణి, రఘునాథపాలెం మండలాలకు సంబంధించి పోడు పట్టాలు పొందిన గిరిజనులు సాగునీటికి బోర్‌వెల్స్ అనుమతించగలరని, మట్టి రోడ్లను నిర్మించవల్సిందిగా సమర్పించిన ధరఖాస్తులను కమిటీ పరిశీలన చేసి ఆమోదించారు. వన్యమృగాలను వేటాడడం నిషేధమని, చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి సత్యప్రసాద్, జిల్లా అటవీశాఖ అధికారి సిద్దార్థ విక్రమ్‌సింగ్, శిక్షణ అసిస్టెంట్ కలెక్టర్ మయాంక్‌సింగ్, ఏపీవో దేవిడ్‌రాజ్, అటవి, నీటిపారుదల, విద్యుత్, వైద్య, వ్యవసాయ, పంచాయితీరాజ్, రహదారులు, భవనాల శాఖాధికారులు పాల్గొన్నారు.




## ప్రజాసేవ నిరంతరం ప్రక్రియ

**-పదవి ఉన్నా లేకున్నా ప్రజా సేవలో ఉండాలి**

**-ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు**

**-సర్పంచ్‌ల పదవి కాలం పూర్తి సందర్భంగా ఎమ్మెల్యే చేతులమీదుగా సన్మానం**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :** ప్రజాప్రతినిధులకు ప్రజల సేవ అనేది నిరంతర ప్రక్రియ అని, పదవి ఉన్నా లేకున్నా ప్రజాసేవలో ఉంటే గుర్తింపు పొందుతారని భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు అన్నారు. సర్పంచ్‌ల 5 సంవత్సరాల పదవి కాలం పూర్తి అయిన సందర్భంగా బుధవారం దుమ్ముగూడెం మండల పరిషత్ సమావేశ మందిరంలో సర్పంచ్‌లకు సన్మానం, వీడ్కోలు సభ జరిగింది. ఈ సందర్భంగా భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ .. సర్పంచ్‌లుగా ప్రజల చేత ఎన్నుకోబడడం, ప్రజలు ఇచ్చిన గొప్ప అవకాశం అని ఐదు సంవత్సరాల పాటు ఏజెన్సీలోని ప్రజలకు సేవలు అందించడం అదృష్టంగా భావించాలని ఆయన అన్నారు. పదవి ఉన్నా లేకపోయినా నిత్యం ప్రజల్లో ఉండి ప్రజా సేవ చేస్తే భవిష్యత్తులో గుర్తింపు ఉంటుందని ఆయన ఈ సందర్భంగా సర్పంచ్‌లను ఉద్దేశించి తెలిపారు. అనంతరం దుమ్ముగూడెం మండలంలోని సర్పంచ్‌లను ఆయన సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రేసులక్ష్మి, జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, ఎంపీడీవో జీ.ముత్యాలరావు, పలువురు ఎంపీటీసీలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, సర్పంచ్‌లు ,తదితరులు పాల్గొన్నారు.



## కష్టసుఖాల్లో అండగా ఉంటా



**-ప్రతి ఒక్కరిని గుండెల్లో పెట్టి చూసుకుంటా**

**-పినపాక నియోజకవర్గం టీడీపీ సన్మానోత్సవంలో ఎమ్మెల్యే పాయం**

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 31** ప్రతి ఒక్కరిని గుండెల్లో పెట్టి చూసుకుంటానని కష్టసుఖాల్లో అండగా నిలుస్తానని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన బుధవారం మణుగూరు పట్టణంలోని డీవీ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన పినపాక నియోజకవర్గ టీడీపీ సన్మానోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తన విజయంలో పాలుపంచుకుని తన విజయం కోసం టీడీపీ కార్యకర్తలు, నాయకులు ఎంతో కష్టపడ్డారని తనకు మద్దతుగా నిలబడ్డారని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ ప్రాతినిధ్యం వహించేలా చూస్తానని అన్నారు. మణుగూరు పట్టణంలో ఎన్టీఆర్ విగ్రహం పున: ప్రతిష్టాపనకు కృషి చేస్తానని తెలిపారు. తొలుత ఎమ్మెల్యే పాయంను పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, టీడీపీ పార్లమెంటు నాయకులు వాసిరెడ్డి చలపతిరావు, టీఎన్ టీయూసీ నాయకులు పోటు రంగారావు, కనకమేడల హరిప్రసాద్, సర్పంచ్ బచ్చల భారతి, టీడీపీ నాయకులు దొడ్డి కృష్ణ, తోలెం సాంబయ్య, సిరిశెట్టి కమలాకర్, తోట వెంకటేశ్వర్లు, తాళ్లూరి జగదీశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ విద్యార్థులకు పరీక్షలపై అవగాహన



**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :** దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న విద్యార్థిని, విద్యార్థులకు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో త్వరలో జరగబోయే ఇంటర్ ప్రాక్టికల్స్ మరియు పరీక్షలపై బుధవారం అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు విద్యార్థులతో మాట్లాడుతూ .. పరీక్షల పట్ల విద్యార్థులు ఆందోళన చెందవద్దని, ఒక ప్రణాళిక ప్రకారం సబ్జెక్టులన్ని చదువుకోవాలని పరీక్షలంటే భయాన్ని వీడాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి మల్లెల శ్రీనివాసరావు, పలువురు అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పర్ణశాలను సందర్శించిన రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షుడు

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :** దుమ్ముగూడెం మండలం ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలను రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి బుధవారం కుటుంబసమేతంగా సందర్శించారు. ఈ సందర్భంగా శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పంచవటి కుటీరాన్ని, సీతమ్మ వారి నారచీరల ప్రదేశాన్ని తిలకించి పర్ణశాల చరిత్రను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట దుమ్ముగూడెం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లంకా శ్రీనివాసరావు, జిల్లా సోషల్ మీడియా అధ్యక్షుడు కనుబుద్ది దేవా, పర్ణశాల సర్పంచ్ తెల్లం వరలక్ష్మి, ఎంపీటీసీ తెల్లం భీమరాజు, తెల్లం హరికృష్ణ, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 3,4,5 తేదీలలో పిసిసి సిపిఐ ఎంఎల్ ఐక్యత జాతీయ మహాసభలు




**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
సిపిఐ ఎంఎల్ మాస్ లైన్(ప్రజాపంథా) పార్టీ విప్లవ ప్రజా రాజకీయ పార్టీ, దేశంలో సమ సమాజం, నూతన ప్రజాస్వామిక, సోషలిస్ట్ రాజ్యం కావాలనే ఆశయంతో పనిచేస్తున్న పార్టీయని పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు అన్నారు. బుధవారం ఖమ్మంలో రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా, సిపిఐ ఎంఎల్ఆర్ఐ, పిసిసి సిపిఐ ఎంఎల్ ఐక్యత జాతీయ మహాసభలు మార్చి 3,4,5 తేదీలలో ఖమ్మంలో నిర్వహిస్తున్న సందర్భంగా, ఆహ్వాన సంఘం ఏర్పాటు సభ పార్టీ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పోటు రంగారావు హాజరై ప్రసంగిస్తూ, మతోన్మాదానికి, ఫాసిజానికి, నిరంకుశత్వానికి, అవినీతికి వ్యతిరేకంగా పోరాడుతున్న పార్టీ అని, లౌకిక, ప్రజాస్వామిక పౌర హక్కుల గొంతు విప్పుతున్న పార్టీ అని, కార్మికుల, వ్యవసాయ కార్మికుల, రైతుల, ప్రజల దైనందిన సమస్యలపై నిత్యం పోరాటం నిర్వహించిన పార్టీ అని ఆయన అన్నారు. భూమి సమస్యలపై నిరుద్యోగ సమస్యలపై, వ్యవసాయ కూలీల సమస్యలపై, ఆదివాసీ, దళిత, వెనుకబడిన, మైనార్టీ వర్గాలపై జరిగే దోపిడీ, అణిచివేతకు వ్యతిరేకంగా ఎన్నో పోరాటాలు నిర్వహించిందని ఆయన అన్నారు. మహిళలు, యువకులు, విద్యార్థులు, ఇతర అన్ని వర్గాల సెక్షన్ల ప్రజల పోరాటాలలో భాగస్వామ్యమై పనిచేస్తుందని,, మనల్ని పాలిస్తున్న కేంద్ర, రాష్ట్ర పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలపై, నిరంకుశ విధానాలపై ఎన్నో పోరాటాలు నిర్వహించిందని ఆయన అన్నారు. మూడు విప్లవ పార్టీలు ఒకే పార్టీలో విలీనం కాబోతున్నాయని, 14 రాష్ట్రాలలో వివిధ స్థాయిలో పనిచేసే పార్టీలు ఒకే అవగాహనకు వచ్చి ఐక్యం కాబోతున్నాయని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆహ్వాన సంఘం అధ్యక్షులుగా న్యాయవాది వడ్డేల్లి కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శిగా టీపీటీఎఫ్ పూర్వ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.మనోహర్‌రాజు, కోశాధికారిగా గోకినేపల్లి వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా ఇల్లందు మాజీ శాసనసభ్యులు గుమ్మడి నరసయ్య, రాయల చంద్రశేఖర్ , డాక్టర్ కే.జగదీష్ తదితరులతో కమిటీ వేయడం జరిగింది.

## కాంగ్రెస్ పార్టీ నాయకుడికి నివాళులు అర్పించిన వడ్డెబోయిన

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
కాంగ్రెస్ వాది, కుమ్మరి బజార్ నివాసి అయిన గుమ్మడివెళ్లి కృష్ణమూర్తి(70) ఆకస్మికంగా మృతి చెందడం పట్ల రాష్ట్ర ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ కార్పొరేటర్ వడ్డెబోయిన నరసింహారావు 25వ డివిజన్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో వారి నివాసానికి వెళ్లి భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి, వారి కుటుంబానికి సంతాపాన్ని సానుభూతిని తెలిపారు. ఈ సంధ్బంగా వడ్డేబోయిన మాట్లాడుతూ.. కృష్ణమూర్తి మరణం పట్ల వడ్డేబోయిన తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. గత ఎన్నికలలో చురుకుగా పాల్గొని, కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కృషి చేశారని అన్నారు. సంతాపం తెలిపిన వారిలో డివి జన్ అధ్యక్ష కార్యదర్శులు దాసరి పూర్ణ, నాగిశెట్టి రాధాకృష్ణ, బండారి శ్రీను, ఏరువ కృష్ణమూర్తి, ఎర్రగుంటఉదయ్ పాల్గొన్నారు.

# వర్చువల్ నియామకాలలో సత్తా చాటిన ప్రియదర్శిని విద్యార్థినిలు



**ఖమ్మం విద్యావిభాగం,జనవరి 31, ప్రభాతవార్త ః**
ప్రియదర్శిని మహిళ యంత్ర కళాశాలకు చెందిన విద్యార్థినీలు కో ఆఫ్ చెన్నై సంస్థ చేపట్టిన వర్చువల్ నియామకాలలో 15మంది విద్యార్థినీలు రూ. 4లక్షలు వార్షిక వేతనంతో ఎంపికైయ్యారు. మొత్తం 106మంది విద్యార్థినీలు రాత పరీక్ష, బృందం చర్చ, సాంకేతిక రౌండ్‌లలో పాల్గొనగా 15మంది విద్యార్థినీలు తమ ప్రతిభను చాటారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ కాటేపల్లి నవీన్‌బాబు మాట్లాడుతూ... ఎంపిక కాబడిన విద్యార్థులకు అభినందనలు తెలిపి కో ఆప్స్ చెన్నై సంస్థ పంపిన ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు. కేవలం డిగ్రీ సర్టిఫికెట్ ఉంటే సరిపోదని బహుళ జాతి సంస్థలకు కావాల్సిన నైపుణ్యాలను విద్యార్థులు నేర్చుకుని సిద్ధంగా ఉండాలని, వాటిని పెంపొందించుకోవడానికి విద్యార్థులు వివిధ ఇండ్రస్టీలలో ఇంటర్షిప్ చేయటం పరిశోధనలపై ఆసక్తి పెంచుకోవాలని తెలిపారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డా॥ బి గోపాల్ మాటాడుతూ... విద్యార్థులు అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ ఉద్యోగానికి కావాల్సిన నైపుణ్యాలను పెంచుకుంటూ ముందుకు సాగాలని, దానికోసం కళాశాలకు చెందిన అధ్యాపక బృందం ప్లేస్‌మెంట్ శిక్షణ సిబ్బంది విద్యార్థులకు ఇంటర్వ్యూకు కావాల్సిన వివిధ అంశాలపై పట్టు సాధించే విధంగా తరగతులను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ, వివిధ విబాగాలకు చెందిన అధిపతులు, ప్లేస్‌మెంట్ ఆపీసర్ తివారి మన్మోహన్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.






## ధూప, దీప, నైవేద్య అర్చక కమిటీ ఎన్నిక

**రఘునాధపాలెం, జనవరి 31, ప్రభాతవార్త**
మండల పరిధిలోని వి వెంకటాయపాలెం దేవాలయంలో ధూప దీప నైవేద్య అర్చక మండల అధ్యక్ష, కార్యదర్శుల ఎన్నికను బుధవారం నిర్వహించారు. అధ్యక్షునిగా కోటపాడు గ్రామ పురోహితులు గణపతిబొట్ల లక్ష్మీనారాయణశాస్త్రిని, కార్యదర్శిగా మరింగంటి భార్గవచారిని ఎన్నుకున్నారు. అలాగే కోశాధికారిగా ఆమంచి సురేష్‌ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మునగలేటి రమేష్, కోశాధికారి అన్నావజ్జల ప్రసాద్, మండల సభ్యులు పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీ నాయకులతో మున్సిపల్ కమిషనర్ సమావేశం



**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా వారి ఆదేశాల ప్రకారం ప్రతివారం రాజకీయ పార్టీనాయకులతో నిర్వహించవలసిన సమావేశం బుధవారం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం నందు నిర్వహించారు. ఇట్టి సమావేశంలో ఇప్పటివరకు అందిన ఫామ్ 6,7,8 వివరాలు తెలియజేస్తూ వాటిపై తీసుకున్న చర్యల గురించి వారికి తెలియజేయడం జరిగిందని, అదేవిధంగా స్పెషల్ సమ్మరీ రివిజన్ 2024, ఎమ్మెల్సీ షెడ్యూల్ గురించి వివరించారు. సదరు పార్టీ నాయకులకు తక్కువ ఓటింగ్ నమోదైన పోలింగ్ కేంద్రాల వివరాలు తెలియజేస్తూ వారి నుండి రాబోయే ఎన్నికల్లో ఎక్కువ ఓటింగ్‌కై అభిప్రాయాలు కోరారు.

## ప్రభుత్వ డ్రైవర్ల సంఘంలో ఖాళీగా ఉన్న పదవులు భర్తీ

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**



స్థానిక ప్రభుత్వ డ్రైవర్ల సంఘం జిల్లా కార్యాలయంలో బుధవారం అత్యవసర సమావేశం నిర్వహించారు. రాష్ట్రస్థాయి నాయకులు పాల్గొన్న ఈ సమావేశంలో జిల్లా సంఘంలో ఖాళీగా ఉన్న పదవులను భర్తీ చేశారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సర్దార్ మున్జిత్ సింగ్ కొద్దిసేపు ప్రసంగించిన అంనతరం ఖాళీగా ఉన్న పదవులకు భర్తీ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఈ.పద్మారావు, అసోసియేట్ అధ్యక్షులు పంతులు శ్రీనివాస్, రాష్ట్ర కోశాధికారి సయ్యద్ హాసం హుస్సేని, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ కె.నర్సింగరావు, ప్రోటోకాల్ సెక్రటరీ అలీమ్ ఖాన్, మాజీ జాయింట్ సక్రెటరీ ఎస్‌కే.ఖాజామీయా తదితరులు పాల్గొన్నారు.




# సింగరేణి జీఎంకు సమ్మె నోటీసు

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 31 : ఈ నెల 15న దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న విధానాలకు నిరసనగా సమ్మె నిర్వహిస్తున్నట్లు మణుగూరు ఏరియా సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం జేఏసీ ఆధ్వర్యంలో బుధవారం ఏరియా జీఎం దుర్గం రామచందర్‌ను కలిసి సమ్మె నోటీసు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా సమ్మె నిర్వహించడం జరుగుతుందని ఏరియాలోని కార్మిక వర్గం పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జేఏసి సంఘాల నాయకులు ఏ.మంగీలాల్, ఆర్.లక్ష్మీనారాయణ, ఎ.సురేందర్, జి.శ్రీనివాస్, వి.జాన్, పి.రవి, ఈ.సీతారాములు, ఆర్.బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



## ప్రొఫెసర్ కోదండరామ్ ఎమ్మెల్సీని అడ్డుకోవడం బీఆర్ఎస్ పిరికిపందచర్య

అశ్వాపురం,జనవరి31,ప్రభాతవార్త.



రాష్ట్ర గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా ఎంపికైన తెలంగాణ ఉద్యమ రథసారధి అమరవీరుల ఆకాంక్షల ఆశాజ్యోతి తెలంగాణ జన సమితి పార్టీ చీఫ్ ప్రొఫెసర్ కోదండరామ్ సియాసత్ ఉర్దూ దినపత్రిక ఎడిటర్ అమీర్ అలీఖాన్‌ల ప్రమాణ స్వీకారాన్ని అడ్డుకోవడం బీఆర్ఎస్ పార్టీ పిరికిపంద చర్యగా టీజేఎస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పగడాల కరుణాకర్‌రెడ్డి విమర్శించారు.బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కోదండరామ్ పెద్దలసభలో అడుగుపెడితే బీఆర్ఎస్ పార్టీ అవినీతి అక్రమాలు బయటపడుతాయనే దురుద్దేశంతో కేసీఆర్ వారి ప్రమాణ స్వీకారాన్ని కోర్టుద్వారా తాత్కాలికంగా బ్రేక్ వేయగలిగారే తప్ప ప్రజల ప్రజాస్వామ్యవాదుల కోరిక ఆపలేరని అరచేతిని అడ్డుపెట్టి సూర్యకాంతిని ఆపలేరని స్పష్టం చేశారు.బీఆర్ఎస్ పార్టీకి ఎన్నికలలో ప్రజలు బుద్ధి చెప్పినప్పటికీ చేతిలో అధికారం లేకపోవడంతో మతిస్థిమితం లేకుండా ప్రవర్తిస్తున్నారని వారికి రాబోయే పార్లమెంటు ఎన్నికలలో తగిన శాస్తి జరుగుతుందన్నారు.ఇప్పటికైనా బీఆర్ఎస్ నాయకులు ప్రొఫెసర్ కోదండరామ్‌పై వెలగక్కే కుట్రలు కుతంత్రాలను మానుకోవాలని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో టీజేఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సురకంటి ప్రభాకర్‌రెడ్డి కార్యదర్శి పిప్పళ్ళ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కుష్టువ్యాధిపై అవగాహనా కార్యక్రమం

అశ్వాపురం,జనవరి31,ప్రభాతవార్త.



భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక అల డీఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ శిరీష ఆదేశాలమేరకు బుధవారం అశ్వాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల వైద్యాధికారి డాక్టర్ సంకీర్తన కుష్టువ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మండల వైద్యాధికారి మాట్లాడుతూ కుష్టువ్యాధి లెప్రే బ్యాసిలస్ అనే బ్యాక్టీరియా వలన సంక్రమిస్తుందని,చర్మంపై స్పర్శలేని గోధమరంగు మచ్చలు ఏర్పడుతాయని,కాలివేళ్ళు వంకరగా మారుతాయని,కాళ్ళు చేతులు తిమ్మిర్లు పడతాయని అలాంటి లక్షణాలను గుర్తించినట్లయితే వెంటనే సమీప మండల ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని సందర్శించాలని తెలిపారు.వ్యాధి గురించి భయపడాల్సిన అవసరంలేదని,ప్రాథమిక దశలో గుర్తించి మందులు వాడితే నయం చేయవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు యోగితవేణి హెచ్‌వి రాజమ్మ హెచ్ఎలు రాజేష్ కిరణ్‌కుమార్ ఏఎన్ఎంలు పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## పెండింగ్ చలాన్ల రాయితీ గడువు పెంపు

అశ్వాపురం,జనవరి31,ప్రభాతవార్త.



పెండింగ్ ట్రాఫిక్ చలాన్లపై రాయితీ గడువును ఫిబ్రవరి15వరకు పొడిగిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్లు సీఐ రవీందర్ తెలిపారు. జనవరి31తో ముగుస్తున్న గడువు తేదీని మరో పదిహేను రోజులు పొడిగించినట్లు, డిసెంబర్25కన్నా ముందు నమోదైన చలాన్లకు మాత్రమే పొడిగించిన గడువు వర్తిస్తుందని తెలిపారు.వాహనదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## పంచాయతీ పాలక మండలికి ఆత్మీయ వీడ్కోలు

అశ్వాపురం,జనవరి31,ప్రభాతవార్త.



అశ్వాపురం మేజర్ గ్రామపంచాయతీ పాలకమండలికి ఆత్మీయ వీడ్కోలు సభను బుధవారం పంచాయతీ కార్యాలయంలో ఎంపీపీ ముత్తినేని సుజాత అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాలకవర్గం ఎన్నో వ్యయప్రయాసాలకోర్చి పంచాయతీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేశారని కొనియాడారు.సర్పంచ్ బానోత్ శారద మాట్లాడుతూ ప్రభుత్వం నిధులు మంజూరు చేయనప్పటికీ అందుబాటులోవున్న నిధులతో ప్రజల అవసరాల మేరకు పనులు చేశామని తెలిపారు.ఉపసర్పంచ్ భూక్యా చందూలాల్ వార్డుసభ్యులు తమ ఐదేండ్ల పాలనను ప్రజలతో పంచుకున్నారు.ఈ సందర్భంగా పాలకమండలిని ప్రజలు శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రజాపరిషత్ మండల పరిషత్ కో ఆప్షన్‌సభ్యులు ఎస్‌కే ఖదీర్ సూరింటెండెంట్ ఈశ్వర్ పంచాయతీ సెక్రటరీ సగ్గుర్తి కృష్ణచైతన్య గ్రామస్తులు పాల్గొన్నారు.

## రోడ్డుకు మరమ్మత్తులు చేయండి

కరకగూడెం,ప్రభాతవార్త:

గత సంవత్సరం ఆగస్టు నెలలో కురిసిన భారీవర్షాల కారణంగా కరకగూడెం మండలంలోని రఘునాధపాలెం గ్రామం సమీపంలోని వాగువద్ద రోడ్డు దారుణంగా కోతకు గురై 8 ఫీట్ల లోతుగోయి ఏర్పడింది.రాత్రి వేళలో తెలియని వారు ఎవరైనా గ్రామానికి వస్తే అందులో పడి ప్రాణాలు పోగొట్టుకునే ప్రమాదం ఉంది.సంబధిత అధికారులు చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని వెంటనే స్పందించి ఆ రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టాలని కరకగూడెం సీపిఎం మండల కార్యదర్శి కొమరం కాంతారావు బుధవారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు..



## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం

పినపాక, జనవరి 31, ప్రభాతవార్త



మండల పరిధిలోని గడ్డంపల్లి గ్రామానికి చెందిన సోలం బాయమ్మ (80) అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు గోడిశాల రామనాథం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. దశదిన కర్మల నిమిత్తం మృతురాలి కుటుంబానికి బియ్యం వితరణ చేశారు. అనంతరం గోడిశాల రామనాథం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పొదెం వీరయ్య, నియోజకవర్గం శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గొంది రాధ, అచ్చ నవీన్, వారా శంకర్, ఆరే శంకర్, తాళ్లూరి కాంతారావు, నల్లూరి రామచంద్రు తదితరులు పాల్గొన్నారు.

## నేటినుంచి ఇంటర్ ప్రాక్టికల్స్

పినపాక, జనవరి 31, ప్రభాతవార్త

నేటి నుంచి సీనియర్ ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి 5 వరకు జరుగనున్నాయని పినపాక ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ శేషబాబు తెలిపారు. పరీక్షల నిర్వహణ అధికారి దేశపతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలో గల ప్రభుత్వ కళాశాలలో 100 మంది విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలు జరిగే అవకాశం ఉందని తెలిపారు. విద్యార్థులు ఉదయం 8 గంటలకు కళాశాలకు చేరుకోవాలన్నారు. మొదటి స్పెల్ ఉదయం ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు, రెండో స్పెల్ మధ్యాహ్నం 2 నుంచి ఐదు గంటల వరకు జరుగుతాయని ప్రాక్టికల్ షెడ్యూల్ తెలిపారు. విద్యార్థులు సకాలంలో హాజరు కావాలని సూచించారు.

## దానధర్మ ట్రస్ట్ దుస్తుల పంపిణీ

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 31 :



అశ్వాపురం మండలంలోని కుమ్మరిగూడెం గ్రామంలో బుధవారం దానధర్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో దుస్తులు అందజేశారు. అనంతరం నిరుపేదలకు ఆహార ప్యాకెట్లు పంపిణీ చేసినట్లు ట్రస్ట్ ఛైర్మన్ గంటా రాధ తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కంప్యూటర్‌తో కంటి వైద్య పరీక్షలు

మణుగూరు క్రైమ్, ప్రభాతవార్త, జనవరి 31 : మణుగూరు ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో విజన్ సెంటర్ నందు కంప్యూటర్‌తో కంటి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు డీసీహెచ్ఎస్ డాక్టర్ రవిబాబు తెలిపారు. ఆయన బుధవారం మణుగూరు ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలోని కంప్యూటరైజ్డ్ కంటి పరీక్ష పరికరాలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి చూపు సమస్యతో వచ్చిన వారికి కంప్యూటర్‌తో కంటి వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి సోమ, బుధ, శుక్రవారాల్లో కంటి పరీక్షలు నిర్వహించబడుతున్నాయని మణుగూరు, పినపాక, కరకగూడెం, అశ్వాపురం మండలాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నేత్ర వైద్యులు జి.సంజీవరావు పాల్గొన్నారు.



# పంచాయితీ సమగ్ర అభివృద్ధికి కృషి చేశాం...

**కామేపల్లి, ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం ఊట్కూరు గ్రామ పంచాయితీ సమగ్ర అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి, మౌలిక సదుపాయాల కల్పనకు అహర్నిశలు కృషి చేశామని సర్పంచ్ కొడెం సులోచన, ఉప సర్పంచ్ ఏపూరి లతాదేవి, ఎంపీటీసీ ఏపూరి హేమమాలిని అన్నారు. గ్రామంలో పంచాయితీ భవనం శిథిలావస్థకు చేరడంతో తాత్కాలికంగా గ్రామ నడిబొడ్డున గల ఇందిరమ్మ ఆదర్శ భవనంను గ్రామ పంచాయితీ భవనంకు కేటాయించారు. ఆ భవనాన్ని అన్ని రంగాల్లో హంగులు రంగులతో ముస్తాబు చేశారు. అట్టి భవనంను వారు ప్రారంభించి ప్రసంగించారు. ఆదర్శ భవనం కేంద్రంగా పంచాయితీ సుపరిపాలన సాగిస్తామన్నారు. భవన అభివృద్ధికి కృషి చేసిన



గ్రామ పెద్దలు, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేంద్రకుమార్‌ను ప్రజా ప్రతినిధులు, పంచాయితీ పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు, రైతులు, యువజనులు అభినందించి వారి కృషి, పట్టుదలను ప్రశంసించారు. అనంతరం పదవీ విరమణ చేస్తున్న సర్పంచ్ సులోచన, ఉప సర్పంచ్ లతాదేవి, పాలకవర్గ సభ్యులను ఎంపీటీసీ ఏపూరి హేమమాలినిల సారథ్యంలో



ఘనంగా సత్కరించి వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కె. విజయభాస్కర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రవి, మిషన్ భగీరథ గ్రిడ్ ఏఈఈ ఎం. చిరంజీవి, ఉప సర్పంచ్ రాయల లక్ష్మయ్య, కాంట్రాక్టర్ ఎల్లమద్ది రమేష్ తదితరులు పాల్గొని వారిని సత్కరించి సేవలను కొనియాడారు.




## ప్రజల్లో గుర్తింపు తెచ్చిన సర్పంచ్ పదవి



**కల్లూరు, జనవరి 31, ప్రభాతవార్త**

సర్పంచ్ పదవి ప్రజల్లో గుర్తింపు తీసుకువచ్చిందని కల్లూరు మండల సర్పంచ్‌లు పేర్కొన్నారు. బుధవారం కల్లూరు రైతు వేదికలో ఏర్పాటు చేసిన అత్యవసర సర్వసభ్య సమావేశంలో, సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్‌లు ఈ సందర్భంగా తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. అప్పులు మిగిలినా ప్రజల్లో మంచి మిగిలిందని గుర్తింపు తెచ్చిందని, పది కాలాల పాటు నిలబడే అభివృద్ధి పథకాలు ప్రజల్లో



నిలబడి ఉందని తమ యొక్క గుర్తింపును గత ప్రభుత్వం నిలబడేలా చేసిందని గుర్తు చేసుకున్నారు. ఐదు సంవత్సరాల కాలన్నీ గుర్తింపు తెచ్చిన మళ్ళీ ప్రజల్లో నిలబడి ప్రజలతోనే ఉంటూ సేవలందిస్తామని తమ యొక్క అనుభవాన్ని వెల్లిబుచ్చారు. లక్షలాది రూపాయలు అప్పులు మిగిల్చిన నిరాశలో ఉన్న ప్రజల్లో మాత్రం గుర్తింపు తెచ్చిందని పలువురు సర్పంచ్‌లు తమ అభిప్రాయాలను, అనుభవాలను తెలిపారు. ఈ సమావేశంలో ఎంపిపి రఘు, జట్పిటిసి కట్టా అజయ్‌కుమార్, ఎంపిడిఓ రవికుమార్, డిప్యూటి తహశీల్దార్ బాబ్జి ప్రసాద్ తదితరులు సర్పంచ్‌లకు జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు సొసైటి చైర్మన్ పాలెపు రామారావు, కార్యదర్శులు, సర్పంచ్‌తో పాటు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సర్పంచులకు ఘన సన్మానం



**కామేపల్లి, జనవరి 31 ప్రభాతవార్త:**

డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ ఆధ్వర్యంలో సర్పంచ్‌లను ఘనంగా బుధవారం కామేపల్లి మండలం కొత్తలింగాల ధనలక్ష్మి ఫంక్షన్‌హాల్‌లో సన్మానించారు. మండల పరిధిలో పదవీ విరమణ చేయుచున్న గ్రామ పంచాయితీ సర్పంచులను డీసీసీబీ డైరెక్టర్, మాజీ జడ్పీటీసీ మేకల మల్లిబాబు యాదవ్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా శాలువాలతో సత్కరించి బోకేలతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా సర్పంచులు ఒకరికొకరు ఆలింగనం చేసుకుని సర్పంచుల పదవికాలంలో బాధ్యతలుకష్టనష్టాల గురించి బాధాతప్త హృదయంతో చర్చించుకున్నారు. సర్పంచులు పదవి లేకున్నా, ప్రజలలో నిత్యం ఉండి మా సేవల్ని కొనసాగిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ.... గ్రామాలకు సర్పంచ్ పదవి అత్యున్నతమే అయినప్పటికీ, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న వారికి మళ్ళీ అవకాశం రావచ్చని లేదాఉన్నత పదవులు అలంకరించే





అవకాశం ఉందని తెలిపారు. బాధ్యతల్ని, సేవలను సక్రమంగా నిర్వర్తించారని వారు చేసిన సేవల్ని ప్రజలు గుర్తుంచుకుంటారని ప్రశంసించారు. ప్రజలతోనే కాకుండా వ్యక్తిగతంగా తనతో ఉన్న అనుభంధాన్ని మల్లిబాబు యాదవ్ గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ ఫత్తే అహ్మద్, ఏపూరిమహేందర్‌కుమార్, పార్టీ మండల అధ్యక్షులు గింజల నర్సిరెడ్డి, బానోత్ నర్సింహానాయక్, రామకృష్ణ, ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య, అజ్మీర హరినాయక్, సర్పంచులు కోడెం సులోచన, అజ్మీర అర్జున్, బానోత్ రవి, మూడు దుర్గా జ్యోతి, లకావత్ భీమా, జరుపల రామారావు, జి. అనంత రాములు, గుగులోతు దేవి, సునీత, కిన్నెర నాగయ్య, విజయ, బొడ్డు కాంతమ్మ, లకావత్ సునీత, ఇట్టా శ్రీను, రాయల లక్ష్మయ్య, కొర్రా రాములు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమోషన్లు, బదిలీలను వెంటనే చేపట్టాలి



**కామేపల్లి, జనవరి 31 ప్రభాతవార్త:**



ప్రభుత్వం ప్రమోషన్లు, బదిలీలను వెంటనే చేపట్టాలని టీఎస్ యుటీఎఫ్ కామేపల్లి మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎం. నర్సింహారావు, ఎస్. వెంకటేశ్వర స్వామి బుధవారం డిమాండ్ చేశారు. 317 ఉద్యోగుల సమస్యల పరిష్కారం, పెండింగ్ డీఏలు, పీఆర్పీ బకాయిలు విడుదల చేసి ఉద్యోగుల, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని అన్నారు. ముచ్చర్ల పాఠశాలలో జరిగిన మండల కార్యవర్గ సమావేశంలో వారు ప్రసంగించారు. ఫిబ్రవరి 4న జరిగే జిల్లా విస్తృత కార్యవర్గ సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ విస్తృత సమావేశంలో జిల్లా మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవిలు హాజరౌతారని అన్నారు. కామేపల్లి మండలం నుండి సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## బహుజన సమాజ్ పార్టీ మండల నూతన కమిటీ ఎన్నిక



**కామేపల్లి, జనవరి 31 ప్రభాతవార్త:**

బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జీ బాదావత్ ప్రతాప్ ఆధ్వర్యంలో నియోజకవర్గ అధ్యక్షులు అజ్మీర వెంకన్న అధ్యక్షతన మండల నూతన కమిటీని బుధవారం నియమించారు. మండల అధ్యక్షులుగా ధారావత్ శ్రీకాంత్, ఉపాధ్యక్షులుగా సభావత్ పవన్, ప్రధాన కార్యదర్శిగామానుకొండ ఆనందరావు, కార్యదర్శిగా తేజావత్ వీరన్న, కోశాధికారిగా చిప్పలపల్లి నిఖిల్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బీఎస్‌పి ఇల్లందు అసెంబ్లీ ఇన్‌చార్జ్ బాదావత్ ప్రతాఫ్ మాట్లాడుతూ యువతరం బీఎస్పీ పార్టీలోకి రావడంలో చాలా సంతోషంగా ఉందన్నారు. బహుజన సిద్దాంతం ఈ దేశానికి పేద ప్రజలకు ఎంతో అవసరం అన్నారు. రాజకీయ సామాజిక ఆర్థిక అసమానతలు లేకుండా అందరూ సమానంగా బతకాలని చెప్పే గొప్ప సిద్దాంతం అన్నారు. ఈ దేశానికి చదువుకున్న యువతి యువకులు రాజకీయాల్లోకి వచ్చి పేద ప్రజలను ప్రగతి పథంలో నడిపించాలని కోరారు. రాబోయే పార్లమెంట్, స్థానిక ఎన్నికలలో బహుజన సమాజ్ పార్టీ సత్తా చాటుతామన్నారు. ఈ సందర్భంగా ఎన్నికైన యువ నాయకులు తాము ఎన్నికావడం చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతరం ప్రజలకి సేవ చేయడానికి ఇది ఒక మంచి అవకాశం అన్నారు. పేద ప్రజల కోసం అహర్నిశలు, పట్టుదలతో కష్టపడి బహుజన సమాజ్ పార్టీని ముందుక తీసుకెళ్ళామన్నారు.

## పంచాయితీలలో ప్రత్యేక పాలనపై అవగాహన



**కల్లూరు, జనవరి 31, ప్రభాతవార్త**

కల్లూరు ఎంపిడిఓ కార్యాలయంలో ఫిబ్రవరి 2 నుంచి ప్రత్యేక పాలనపై ప్రత్యేక అధికారులకు అవగాహన కార్యక్రమం కల్లూరు డివిజనల్ పంచాయితీ అధికారి ప్రభాకరరావు అవగాహన కల్పించారు. కల్లూరులోని 31 గ్రామ పంచాయితీలకు గాను ప్రత్యేక అధికారులు ఆధ్వర్యంలో పరిపాలన రెండో తేది నుంచి ప్రారంభం కానుండటంతో విధులు, బాధ్యతలు, పారిశుద్ధ్యం, త్రాగునీరు, నర్సరీల నిర్వహణ, రికార్డుల నిర్వహణ, ఇంటి పన్నులు ఉపాధి హామీ పనులు నిర్వహణ పర్యవేక్షణ పంచాయితీలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు కల్పించడంతో ప్రత్యేక అధికారులకు అవగాహన కల్పించారు. గ్రామాలలో ప్రజలలో సమన్వయంతో మెలగాలని కార్యదర్శులు ప్రత్యేక అధికారులకు సహకరించాలని, పంచాయితీ రికార్డులు, చెక్ బుక్‌లు, డిజిటల్ సంతకాలు, కీలను ఎంపిడిఓ కార్యాలయంలో అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రవికుమార్, తహశీల్దార్ పులి సాంబశివుడు, ప్రత్యేక అధికారులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

# దమ్మపేట సొసైటీ చైర్మన్ రాజీనామా

*దమ్మపేట, దమ్మపేట రూరల్, జనవరి 31 ప్రభాతవార్త:*

దమ్మపేట విశాల సహకార పరపతి సంఘం చైర్మన్ రావు జోగేశ్వరరావు తన చైర్మన్ పదవికి రాజీనామా చేశారు. బుధవారం సొసైటీ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించిన ఆయన మాట్లాడుతూ తనకు అవకాశం ఇచ్చిన మాజీ సిఎం కెసిఆర్, మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావుకు కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా ఇంతకాలం తనకు సహకరించిన సొసైటీ డైరెక్టర్‌లకు, రైతులకు ధన్యవాదాలు తెలిపారు. తాను చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి నిజాయతీగా, చిత్తశుద్ధితో రైతులు సేవ చేశానని అన్నారు. సొసైటీ ద్వారా రైతులకు సకాలంలో ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు అందజేయడం జరిగిందని అన్నారు. తాను బాధ్యతలు చేపట్టిన నాటినుండి గతంలో రూ.11.43కోట్లుగా ఉన్న టర్నోవర్‌ను రూ.15.18కోట్ల టర్నోవర్‌కు పెంచడం జరిగిందన్నారు. కొనుగోలు కేంద్రాల ద్వారా రూ.22.10కోట్లు వ్యాపారం చేయగా సంఘానికి రూ.32లక్షలు కమీషన్ వచ్చిందని, రైతులకు



దాదాపు రూ.2కోట్ల మేర రుణమాఫీ జరిగినట్లు పేర్కొన్నారు. తాను పదవిలో ఉన్నా లేకపోయినా రైతాంగ సమస్య పరిష్కారానికి కృషిచేస్తానని అన్నారు. తాను వ్యక్తిగత కారణాలతో పదవికి రాజీనామా చేస్తున్నానని తన రాజీనామా పత్రాన్ని అధికారులకు అందజేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధి ఎవరైనా 5సంవత్సరాలు పరిపాలించాలని తీర్పుఇస్తారని అన్నారు. విచిత్రం ఏమిటంటే కొత్త ప్రభుత్వ ఏర్పడి 50రోజులు కూడా పూర్తి కానప్పటికి ఈ ప్రభుత్వానికి అవిశ్వాసాల ప్రభుత్వంగా ఏర్పడిందని ఆరోపించారు. అవిశ్వాసంతోనే ప్రజలు ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధిని



దించేటటువంటి ఆలోచన తప్ప ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవడం లేదని అన్నారు. ఈ రోజు రాజీనామా చేస్తున్న రావు జోగేశ్వరరావు నిత్యం ఒక ఉద్యోగుని వలే సొసైటీకి వచ్చి ఆయన రైతులకు సేవలందించారని అటువంటి వ్యక్తిని రాజకీయ దురాలోచనతో కొంతమంది అవిశ్వాస తీర్మానం పెట్టాలని ఆలోచన రావడం దురదృష్టకరమని అన్నారు. ఇది మంచి సాంప్రదాయం కాదని, మంచి వ్యక్తులను మనం ప్రోత్సహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దారా మల్లిఖార్జునరావు, దారా యుగంధర్, తూతా నాగమణి, అబ్దుల్‌జిన్నా, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంతి ఉద్యోగ సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తా: ఎమ్మెల్యే



*వైరా,జనవరి31,ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విశ్రాంత ఉద్యోగుల సంఘం వైరా మండల శాఖ వారు ఏర్పాటు చేసిన పెన్షనర్స్‌డేలో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ దత్తసాయి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన విశ్రాంత ఉద్యోగుల ంఘం వారు పెన్షనర్స్‌డే సందర్భంగా వారికి ఎమ్మెల్యే రాందాస్‌నాయక్‌తో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన జిల్లా కాంగ్రేస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర విశ్రాంత ఉద్యోగుల సంఘం వైరా మండలశాఖ వారు నిర్వహించిన పెన్షనర్స్‌డే కార్యక్రమానికి హాజరైన విశ్రాంతి ఉద్యోగులకు సన్మానం చేయడం నాకు సంతోషాన్ని కలిగించిందని, విశ్రాంతి ఉద్యోగుల సమస్యలు ఏమైనా ఉంటే వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కార దిశగా చేస్తానని అన్నారు. పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ఎంతోమందిని విద్యావంతులుగా తీర్చిదిద్దిన ఉపాధ్యాయులు వారు విశ్రాంతి దినాల్లో వారికి పెన్షనర్స్‌డే సందర్భంగా సనానమన కార్యక్రమం నిర్వహించి దాంట్లో ననునన ఆహ్వానించడం చాలా సంతోషాన్ని కలిగించిందని అన్నారు. ఈకార్యక్రమంలో వైరా పట్టణ కాంగ్రేస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, వైరా మండల కాంగ్రేస్ అధ్యక్షులు శీలం వెంకటనర్సిరెడ్డి, జెడ్పిటిసి సభ్యులు నంబూరి కనకదుర్గ, సొసైటీ చైర్మన్ బొర్రా రాజశేఖర్, వైరా మున్సిపాలిటీ చైర్మన్ సూతకాని జైపాల్, పాలేటి నర్సింహారావు, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రేస్ అధ్యక్షులు పమ్మి అశోక్, పొదిల హరినాథ్, కట్ల రంగారావు, ఫనితి శ్రీను, పల్లపు కొండలు, బోళ్ళ గంగారావు, ఎస్టీ సెల్ అధ్యక్షులు గుగులోతు రాము, బిసి సెల్ అధ్యక్షులు చప్పిడి వెంకటేశ్వరరావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బిడికె.రత్నం, మిట్టపల్లి నాగేశ్వరరావు, కట్ల సంతోష్ పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న గంజాయి పట్టివేత, కారు, బైక్ సీజ్

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*

మణుగూరు క్రాస్ రోడ్ వద్ద అక్రమంగా తరలిస్తున్న గంజాయి పట్టుకొని ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని కారు బైక్ సీజ్ చేశారు. ఈ ఘటనపై ఎస్ఐ తెలిపిన వివరాలు ప్రకారం బుధవారం వాహనాలు తనిఖీలు చేస్తున్న క్రమంలో అనుమానాస్పదంగా కారును బైక్‌ను తనిఖీ చేయగా 25 కేజీల గంజాయి దొరికినట్లు ఎస్ఐ రాజ్ కుమార్ తెలిపారు. కారు బైక్‌లను సీజ్ చేసి ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కి తరలించినట్లు ఆయన తెలిపారు.

## దేశవ్యాప్త సమ్మె విజయవంతం చేయాలి



*అశ్వారావుపేట రూరల్, జనవరి 31 ప్రభాతవార్త:*

ఫిబ్రవరి 16న నిర్వహించ తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సిటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని ఐసిడిఎస్ సూపర్‌వైజర్‌లకు అంగన్‌వాడీ టీచర్‌లు సమ్మె నోటీస్ అందజేశారు. అనంతరం అర్జున్ మాట్లాడుతూ ఐసిడిఎస్‌కు కేంద్ర బడ్జెట్‌లో నిధులు కేటాయించి టీచర్‌లకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలన్నారు. ఈ క్రమంలో పలు డిమాండ్‌లపై ఫిబ్రవరి 16న దేశవ్యాప్త సమ్మె నిర్వహిస్తామపి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అదే విధంగా మద్యాహ్నాభోజన కార్మిక యూనియన్‌త్ జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమ్మెకు సంబంధించిన దిశా నిర్దేశాన్ని చేశారు. ఈ కార్యక్రమంలో యామిని, సీత, చిలకమ్మ, వెంకమ్మ, కృష్ణవేణి, సామ్రాజ్యం, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రెబ్బవరంలో నూతన గ్రామపంచాయతీ భవనం ప్రారంభం



*వైరా,జనవరి31,ప్రభాతవార్త:*

రెబ్బవరం గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవనాన్ని బుధవారం గ్రామ సర్పంచ్ సాదం రామారావు, పాలకమండలి సభ్యులతో కలిసి ప్రారంభించారు. నూతనంగా ఏర్పాటు చేసిన గ్రామపంచాయతీ భవనం సర్పంచ్‌ల సర్పంచ్ పాలకవర్గం పదవీకాలం చివరి రోజున ప్రారంభోత్సవం చేశారు. అనంతరం సర్పంచ్ రామారావు దంపతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.




## సర్పంచ్‌ను సన్మానించిన గ్రామస్థులు



*అశ్వారావుపేట రూరల్, జనవరి 31 ప్రభాతవార్త:*

గ్రామ పంచాయతీ సర్పంచ్‌ల పదవీ కాలం బుధవారంతో ముగిసిన నేపథ్యంలో మండల పరిధిలోని వేదాంతపురం గ్రామ పంచాయతీ సర్పంచ్‌ను గ్రామస్థులు ఘనంగా సత్కరించారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ సోమిని శివశంకర్ ప్రసాద్‌ను, ఉప సర్పంచ్ కాశీ కాళాస్త్రీలను గ్రామస్థులు శాలువాలతో సత్కరించి సన్మానించారు. సర్పంచ్‌గా పంచాయతీలో పలు కార్యక్రమాలతో పాటు పంచాయతీ అభివృద్ధికి సర్పంచ్ కృషిచేశారని, పోడు పట్టాల కోసం కృషి చేశారని గ్రామస్థులు పేర్కొన్నారు.

## విద్యార్థులు వ్యాసరచన పోటీలు



*అశ్వారావుపేట రూరల్, జనవరి 31 ప్రభాతవార్త:*

పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు జంతు సంరక్షణ అనే అంశంపై వ్యాసరచన



పోటీలు నిర్వహించారు. జంతు సంరక్షణ పక్షోత్సవాలను పురష్కరించుకొని నిర్వహించిన ఈ పోటీల్లో ప్రతిభ కనబర్చిన వారికి లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పశువైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జంతు సంక్షేమం కోసం ప్రతీ పౌరుడు పాటించవలసిన నిభంధనలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది డాక్టర్ స్వప్న, బాజ్జి, కుమారి, లయన్స్‌క్లబ్ సభ్యులు చలపతిరావు, సుబ్రహ్మణ్యం, యుఎస్ ప్రకాషరావు, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## పంట నమోదు వివరాలను తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయ అధికారి

*దమ్మపేట ఏజెన్సీ,జనవరి 31, ప్రభాతవార్త:*

మండలంలోని యాసంగి పంట, వ్యవసాయ విస్తరణ వివరాలను జిల్లా వ్యవసాయ అధికారి కె. అభిమణుడు, అశ్వారావుపేట వ్యవసాయ సంచాలకులు అబ్జల్ భేగంలు బుధవారం తనిఖీ చేశారు. మండలంలోని మందలపల్లి, గాంధీ నగర్, ప్రకాష్ నగర్ గ్రామాలలో ఆన్‌లైన్‌లో నమోదైన రైతుల పేర్లను, వారి పంటలను తనిఖీ చేశారు . అలాగే వ్యవసాయ ఉత్పత్తుల అమ్మకం దారుల షాపులను తనిఖీ చేసి ఆన్‌లైన్‌లో రిపోర్టును సమర్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ భద్రాద్రి కొత్తగూడెం ప్రత్యేక సాంకేతిక అధికారి సాయి నారాయణ మండల వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ రెడ్డి మరియు ఏఈఇవోలు ఎం.దీప్తి, రవీంధర్‌రావు, వినోద్ కుమార్‌లు పాల్గొన్నారు.

# శక్తి వంచన లేకుండా పంచాయతీ అభివృద్ధికి కృషి చేశా...

**33 సీసీ రోడ్లుతో పాటు రూ. లక్షలతో అభివృద్ధి పనులు**
**పెండింగ్ బకాయిలు రూ. 13 ।2 లక్షలు ప్రభుత్వం చెల్లించాలి...**
**మాదారం సర్పంచ్ అజ్మీర నరేష్ నాయక్**

*కారేపల్లి,జనవరి 31, ప్రభాతవార్త :*

మాదారం గ్రామ పంచాయితీ అభివృద్ధి విషయంలో శక్తి వంచన లేకుండా తాను పాలకవర్గం కృషి చేశామని రూ. లక్షలతో అభివృద్ధి పనులు పూర్తి చేసినట్లు మాదారం గ్రామ సర్పంచ్ అజ్మీర నరేష్‌నాయక్ బుధవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా సింగరేణి మండలం మాదారం గ్రామ పంచాయితీలో సర్పంచి పాలకవర్గం సభ్యులకు స్థానికులు పంచాయితీ సిబ్బంది ఘనంగా శాలువాలు కప్పి సన్మానించారు. ఈ సందర్బంగా సర్పంచ్ మాట్లాడుతూ.... స్ధానిక ప్రజలు వార్డు సభ్యులు, అన్ని రాజకీయ పార్టీల సహకారంతో అభివృద్ధి పనులు పూర్తి చేసినట్లు తెల్పిపారు. అనంతరం 5సంవత్సరాల పాలనలో 33సీసీ రోడ్లతో పాటు ఇతర పనులు పూర్తి అయ్యాయన్నారు. సర్పంచి పదవీ కాలంలో అన్ని రాజకీయ పార్టీల వారు




వార్డు సభ్యులు అందించిన సహకారం మరువలేనిదన్నారు. వివిధ అభివృద్ధి పనుల కోసం అధికారుల ఆదేశాను సారం చేసిన పనులకు సంబంధించి రూ. 13లక్షల 50వేలు పెండింగ్ బిల్లు తనకు రావాల్సి ఉందని తెలిపారు. ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిధుల సమీకరణ చేసి పనులను పూర్తి చేశామన్నారు. తాను చేసిన పనులకు గుర్తింపుగా ప్రభుత్వం 3సార్లు ఉత్తమ గ్రామ పంచాయితీగా ఎంపిక చేయటం నా అధృష్టంగా భావిస్తున్నామన్నారు. తన పాలనలో 144మందికి ఫించన్‌లు మంజూరు చేశానని తెలిపారు. పంచాయితీ పనుల విషాల్లో కార్యదర్శి నరేష్ అందించిన సహకారం మరువలేనిదన్నారు. గ్రామ పంచాయితీలు పనిచేస్తాయన్నారు. పనుల విషయంలో పాలకవర్గం పూర్తిగా సహకరించిందన్నారు. వచ్చే నెల నుండి గ్రామ పంచాయితీలో పనిచేసే సిబ్బందికి పెండింగ్ బకాయిలు చెల్లిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ భాగం వెంకట అప్పారావు, పంచాయితీ కార్యదర్శి బానోతు నరేష్, తన్నీరు స్వరూప, కిలారి విజయ, కోయిల శ్రీనివాస్, బట్టు సంగయ్య, నర్సయ్య, పోతనపోయిన రామకోటయ్య, సేతురాజుపల్లి నాగేశ్వరరావు, రమేష్, తుమ్మోజు రామ్మూర్తి, కాసాని లక్ష్మీనారాయణ, బాగా నాగేశ్వరరావు, కుర్ర శ్రీనివాసరావు, రాయల రామారావు, కిలారి వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

# శిథిలావస్ధకు చేరుకున్న పాఠశాల గది-అలంకారప్రాయంగా టీవీ

**మౌలిక వసతులు కరువైన చిమ్నాతండా పాఠశాల**

*కారేపలి, జనవరి 31, ప్రభాతవార్త :*

గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశ్శాలలకు విద్యార్ధులు రాకపోవడంతో నేడు మూసి వేసే దుస్ధితిలో ఉన్న క్రమంలో చిన్నతండా పాఠశాలలో సరైన మౌలిక వసతులు లేక పోవడంతో పాటు పాఠశాలకు టీవీ ఉండి 5సంవత్సరాలుగా విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో టీవీ అలంకారప్రాయంగా మారింది. ఇది ఇలా ఉంటే విద్యుత్ సరఫరా జరగకపోయినా పాఠశాలకు రూ. 33వేలు బిల్లు కట్టాలని విద్యుత్ అధికారులు 2022వ సంవత్సరంలో బిల్లు చెల్లించమనడం విడ్డూరంగా ఉంది. 6సంవత్సరాలుగా విద్యుత్ సరఫరా లేని పాఠశాలకు బిల్లు ఏలా చెల్లించాలో విద్యుత్ అధికారులకు తెలవాలి. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... చిన్నతండా పాఠశాలలో ఇసంగిల్ టీచర్ రాంబాబు 15మంది విద్యార్ధులు కలరు. అయితే పాఠశాల కప్పు



కురుస్తుండడంతో స్లాబ్ పై పెచ్చులు ఊడి పడిపోవడంతో పాటు వర్షాకాలంలో గోడలు పూర్తిగా నిమ్ము వేసి వర్షపు నీరు కురుస్తుంది. దీంతో విద్యార్ధులు తల్లిదండ్రులు ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందని ఆందోళన చెందుతున్నారు. అదే విధంగా పాఠశాలకు విద్యుత్ సరఫరా చేసే విద్యుత్ స్తంభం ఇనపరాడ్స్ తేలి పడిపోవటానికి సిద్దంగా ఉంది.



పాఠశాలకు విద్యుత్ సరఫరా లేకపోవడంతో పాఠశాలకు వచ్చిన టెలివిజన్ అలంకారప్రాయంగా మిగిలింది. అదే విధంగా విద్యార్ధులకు మధ్యాహ్న భోజనం తయారు చేసేందుకు ప్రత్యేక గది లేకపోవడం ఇబ్బందికరంగా మారింది. పాఠశాల చుట్టూ ప్రహరీ గోడ లేకపోవడంతో విష సర్పాలు ఏవైనా చేల ద్వారా వచ్చే అవకాశాలు అధికంగా ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు శిథిలావస్ధకు చేరుకున్న పాఠశాల పరిస్ధితిని గమనించి మౌలిక వసతులు సమకూర్చేలా సరైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## పంచాయతీల అభివృద్ధికి సహకరించాలి

*కారేపల్లి,జనవరి 31, ప్రభాతవార్త :*

గ్రామ పంచాయితీల అభివృద్ధికి అన్ని శాఖల ఉద్యోగులు సహకరించాలని ఎంపీడీవో ఎం చంద్రశేఖర్ బుధవారం పేర్కొన్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం తహశీల్దార్ వంకాయల సురేష్‌కుమార్‌తో కలిసి గ్రామ పంచాయితీ కార్యదర్శులు, వివిధ శాఖల ఉద్యోగులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయేన మాట్లాడుతూ.... జనవరి 31వరకు గ్రామ సర్పంచుల పదవీకాలం ముగియడంతో ఫిబ్రవరి 1వ తేదీ నుండి గ్రామ పంచాయితీలకు ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని. గ్రామ కార్యదర్శుల నుండి, వివిధ



శాఖల ఉద్యోగులు ప్రత్యేక అధికారులతో సమన్వయంతో పనిచేసి, గ్రామ పంచాయితీల అభివృద్ధికి పాటుపడాలన్నారు. అదే విధంగా ప్రతి గ్రామ పంచాయితీ కార్యదర్శి సర్పంచుల వద్ద నుండి రికార్డులను హస్తగతం చేసుకొని ఎంపీడీవో కార్యాలయంలో అందజేయాలని కోరారు. కార్యదర్శులతో పాటు వివిధ శాఖల ఉద్యోగులు, సిబ్బంది తమ విధులను సక్రమంగా నిర్వర్తించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని ఎంపీడీవో సూచించారు.

# నిబద్ధత కలిగిన ప్రజానాయకుడు లాలయ్య

*కొణిజర్ల,జనవరి31,ప్రభాతవార్త:*

మండల పరిధిలో పెద్దమునగాల గ్రామంలో దివంగత అచ్చున లాలయ్య మూడో వర్ధంతి బుధవారం ఉదయం 10గంటలకు పెద్దమునగాల గ్రామంలో జరిగింది. సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి మాట్లాడుతూ అచ్చున లాలయ్య పెద్దమునగాల గ్రామంలో కొణిజర్ల మండలంలో ఖమ్మం జిల్లాలో పార్టీ నిర్మాణంలో ముఖ్య పాత్ర పోషిస్తూ పార్టీలో క్రమశిక్షణ గల నాయకుడిగా మండలంలో ముఖ్య నాయకుడిగా ప్రజా సమస్యలపై రైతు సమస్యలపై పోరాడుతూ సమస్యల పరిష్కారానికై ముందు వరుసలో ఉండేవారు రైతు కుటుంబంలో జన్మించి ఆయన రైతు కూలీల సమస్యల పట్ల ఎన్నో పోరాటాలను చేశారు. అలాంటి నిబద్ధత గల కమ్యూనిస్టు నాయకుడు రైతు సంఘం నాయకుడు లేకపోవడం వలన చాలా బాధాకరమైన విషయమన్నారు. ఈ కార్యక్రమంలో యర్ర బాబు,వేములకొండ రమేష్, వేమిరెడ్డి రామిరెడ్డి,



పాపగంటి సుదర్శన్, మణిగ కోటేశ్వరరావు, మోదుగు వెంకటి, మురళి, అచ్చున శ్రీను, సాల పిచ్చయ్య, చింతల మల్లయ్య, దాసరి వెంకయ్య, తలారి పాపయ్య, సుంకర రాధాకృష్ణ, కనగంటి చిన్న వెంకన్న, పాపగంటి రాజేష్, తడికమళ్ళ నడిపి వెంకులు, పాల్గొన్నారు.




## శత్రువులు దొంగిలించలేని ధనం విద్య



*కారేపల్లి, జనవరి 31, ప్రభాతవార్త :*

శత్రువులు దొంగిలించలేని ధనం, విద్య అని కారేపల్లి ఎస్సై పుష్పాల రామారావు బుధవారం పేర్కొన్నారు. కారేపల్లి మండల పరిధిలోని మాణిక్యారం, కోమట్లగూడెం, జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్ధినీ విద్యార్ధులకు కస్తూరి ఫౌండేషన్ సహకారంతో 10వ తరగతి స్టడీ మెటీరియల్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... 10వ తరగతి విద్యార్ధినీ, విద్యార్ధులు బాగా చదివి, పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి తాము మంచి పేరు తెచ్చుకోవాలని, తాము చదివిన పాఠశాలకు, తల్లిదండ్రులకు కూడా మంచి పేరును తీసుకురావాలని అన్నారు. విద్యార్ధులు ఒక లక్ష్యం ఏర్పరచుకొని దాన్ని సాదించే దిశగా కృషి చేయాలని కోరారు. 10వ తరగతి పరీక్షల దృష్ట్యా విద్యార్ధినీ విద్యార్ధులకు స్టడీ మెటీరియల్‌ను అందజేసిన కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ కస్తూరి చరణ్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలలో ప్రదానోపాద్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి మండల వాసికి స్టాఫ్ నర్స్‌గా ఎంపిక

*కారేపల్లి,జనవరి 31, ప్రభాతవార్త :*



సింగరేణి మండలం మాదారం గ్రామ పంచాయితీ గోవిందుతండా గ్రామానికి చెందిన గిరిజన నిరుపేద కుటుంబంలో జన్మించి ఎన్నో వ్యయ ప్రయాసాలకు గురై తండ్రి మృతి చెందిన పట్టుదలతో ఉద్యోగం సాధించాలని తపనతో చివరకు తాను ఎంచుకున్న స్టాఫ్ నర్స్ ఉద్యోగానికి ఎంపికై జాయినింగ్ పత్రాలను ఆంగోత్ రోజా హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమంలో బుధవారం తీసుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలు మాదారం గ్రామ పంచాయితీ మంగళ్‌తండా గ్రామానికి చెందిన ఆంగోత్ రోజా నిరుపేద కుటుంబంలో నందియా కాంతిలకు జన్మించింది. వారికి ఇద్దరమ్మాయిలు ఒక కుమారుడు ఉన్నారు. తండ్రి నంద్యా చిన్నతనంలోనే మృతి చెందడంతో తల్లి వ్యవసాయ కూలీ పనులు చేసుకుంటూ పిల్లలకు పోషించింది. రోజా పట్టుదలతో చదువకొని బీఎస్సీ నర్సింగ్ చదివి స్టాప్ నర్స్‌గా ఉద్యోగం సంపాధించడం పట్ల కుటుంబ సభ్యులు ఆనందానికి అవధులు లేకుండా పోయాయి.

## వైరా గ్రేట్ విజన్ క్లబ్ లాప్టాప్ వితరణ




*వైరా,జనవరి31,ప్రభాతవార్త:*

గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షురాలు వుంద్రు వరలక్ష్మి ఆధ్వర్యంలో బిటెక్ చదువుతున్న వైరాకు చెందిన పానుగంటి శశికిరణ్‌కు 6వ వార్డు కౌన్సిలర్ లయన్ లగడపాటి లక్ష్మీరాజ్యం, ప్రభాకర్‌రావు, లయన్స్ విద్యాట్రస్ట్ ఆర్ధిక సహాయంతో లాప్టాప్ అందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ విద్యాట్రస్ట్ చైర్మన్, ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ ఎంతోమంది పేద విద్యార్ధులకు లాప్టాప్ అందజేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆతలు అయిన లయన్స్ క్లబ్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిఎంటి కోఆర్డినేటర్ వుంద్రు శ్యామ్‌బాబు, ఆర్‌సి లగడపాటి ప్రభాకర్‌రావు, గంగవరపు కిషన్, జల పుల్లారావు, జల మహాలక్ష్మి, కె.గోపి పాల్గొన్నారు.

# నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

## శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి





*తల్లాడ, జనవరి 31, (ప్రభాతవార్త)*

అసెంబ్లీ ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానం మేరకు సత్తుపల్లి నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తానని సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి అన్నారు. బుధవారం మండల పరిధిలోని గోపాలపేట గ్రామంలో కమ్యూనిటీ హాల్ ప్రారంభం, తల్లాడలో కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ అనంతరం సర్పంచ్ నల్లమోతు మోహన్‌రావు, తహశీల్దార్ వి. రవికుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశాల్లో ఆమె మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలిస్తే సంక్షేమ పథకాలతో పాటు కళ్యాణలక్ష్మి, సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను నిలిపివేస్తారని దుష్ప్రచారం చేశారని, వాటన్నింటిని ప్రజలు పటాపంచలు చేసి, కాంగ్రెస్ పార్టీని విజయపథంలోకి తీసుకువచ్చారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలుచేయడంతో పాటు, ఇవ్వని హామీలను కూడా అమలుచేసి, ప్రజల మన్ననలను పొందుతామని అన్నారు. ప్రజలు ఏ లక్ష్యం కోసం అయితే కాంగ్రెస్‌ను గెలిపించారో ఆ లక్ష్యం నెరవేర్చటం కోసం తమ వంతు చిత్తశుద్ధితో కృషిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దొడ్డా శ్రీను, జెడ్పీటిసి దిరిశాల ప్రమీల, తహశీల్దార్ వి. రవికుమార్, ఎంపిడిఓ కొండపల్లి శ్రీదేవి, ఎస్ఐ బి. కొండల్‌రావు, పిఆర్ ఎఈ ఎం. అశోక్, సర్పంచ్‌లు పొట్టేటి సంధ్యారాణి, మారెళ్ళ మమత, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాపా సుధాకర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు దగ్గుల నాగిరెడ్డి, ఎంపిటిసిలు దగ్గుల రఘుపతిరెడ్డి, సొసైటీ డైరెక్టర్ గోవింద శ్రీనివాసరావు, చల్లా తిరుమలాదేవి, ఆర్‌ఐలు యం. భాస్కర్, గుర్రం శ్రీను, శ్రీనివాసాచారి, దుండేటి వీరారెడ్డి, వేమిరెడ్డి కృష్ణారెడ్డి, తాళ్ళ జోసెఫ్, గుర్రం శ్రీను, పొట్టేటి జనార్ధన్‌రెడ్డి, వేమిశెట్టి నాగన్న, పొట్టేటి జనార్ధన్‌రెడ్డి, కొమ్మినేని ప్రభాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

**గోపాలపేటలో ఘన స్వాగతం...**

సత్తుపల్లి శాసనసభ్యురాలిగా ఘన విజయం సాధించి తొలిసారిగా సంక్షేమ పథకాలను ప్రారంభించడం కోసం గోపాలపేటకు విచ్చేసిన డాక్టర్ మట్టా రాగమయికి సర్పంచ్ నల్లమోతు మోహన్‌రావు, మండల టిడిపి అధ్యక్షుడు కూచిపూడి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. ప్రదర్శనకు ముందు కోలాట నృత్యాలతో మహిళలు స్వాగతం పలుకుతూ, బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు.

# ముగిసిన సర్పంచ్‌ల పదవీ కాలం - సన్మానించిన ఎంపిపి



*సత్తుపల్లి,జనవరి 31,(ప్రభాతవార్త):*

గ్రామ పంచాయతీ సర్పంచ్‌ల పదవీ కాలం సోమవారంతో ముగియడంతో సత్తుపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి దొడ్డా హైమావతి శంకర్‌రావు అధ్యక్షతన బుధవారం జరిగిన సర్వ సభ్య సమావేశంలో సర్పంచ్‌లను శాలువాలతో ఘనంగా సన్మానించడం జరిగింది. మండలంలోని 21 గ్రామ పంచాయతీల్లో సర్పంచ్‌లుగా ఎన్నికైన నాటి నుండి ఐదు సంవత్సరాల పాటు గ్రామాలలో ప్రజలకు వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేసి దిగ్విజయంగా ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మండలంలోని సర్పంచ్‌లనందరినీ ఈ సందర్భంగా ఎంపిపి దొడ్డా హైమావతి శంకర్‌రావు, ఎంపిడివో జయరామ్, తహసీల్దార్ యోగేశ్వరరావు, ఎంపివో కృష్ణలు ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. మండలంలోని కాకర్లపల్లి, గంగారం, గౌరిగూడెం, బేతుపల్లి, పాకలగూడెం, కొత్తూరు, సదాశివునిపాలెం, కిష్టారం, రేజర్ల నారాయణపురం సర్పంచ్‌లు కంచర్ల రమాదేవి, మందపాటి శ్రీనివాసరెడ్డి, మందపాటి ముత్తారెడ్డి, పాకలపాటి శ్రీనివాసరావు, దుగ్గిరాల వాణి, ఒగ్గు విజయలక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మూరు సరస్వతి దామోదర్‌రెడ్డి, రేణుకా ఈశ్వర్,జక్కుల ప్రభాకర్ తదితర సర్పంచ్‌లందరినీ అధికారులు, అనధికారులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి కె. రామారావు, ఏపిఎం సుబ్బారావు, ఏపివో బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# "పేదల నేస్తం" సేవా సంఘం సేవలు ఆదర్శనీయం

*సత్తుపల్లి,జనవరి 31,(ప్రభాతవార్త):*

పేదల నేస్తం సేవా సంఘం ఆధ్వర్యంలో చేయి చేయి కలిపి రూ. 41,124 ల విరాళాలు సేకరించి అనారోగ్యంతో బాధ పడుతున్న కరోనా వారియర్ ఇనపనూరి రాధా కృష్ణకు సహాయంగా అందించడాన్ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్యే డా. రాఘ మయి దయానంద్ పిలుపునిచ్చారు. బుధవారం పేదల నేస్తం సేవా సంఘం ద్వారా సేకరించిన విరాళాల ను ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్ చేతుల మీదుగా బాధితుడు ఇనపనూరి రాధాకృష్ణకు అందించారు. పేదల నేస్తం వ్యవస్థాపకులు పాలడుగు దుర్గా ప్రసాద్ ఆధ్వర్యంలో వారి సభ్యులు మరియు స్నేహితుల నుండి విరాళాలను సేకరించి సమాజ సేవకుడు, కరోనా వారియర్ రాధాకృష్ణకు మెరుగైన వైద్యం కోసం సహాయం చేయడం చాలా అభినందనీయమని కొనియాడారు. ఈ సందర్భంగా పేదల నేస్తం సేవా సంఘ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గండ్ర ఉష్యశ్రీ, నరేష్, అబీద్‌పాషా, భావన్, చైతన్య, కమల్‌పాషా, మానుకోట ప్రసాద్, వజ్రమ్మ, సైదేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



## పివో వెంకటాచారిని సన్మానించిన ఏఐటియుసి నాయకులు

*సత్తుపల్లి,జనవరి 31,(ప్రభాతవార్త):*

మండల పరిధిలోని జేవీఆర్ ఓసీ ప్రాజెక్టు అధికారి ఎస్. వెంకటాచారిని సిఎంఓఏఐ కొత్తగూడెం ఏరియా అధ్యక్షుడిగా ఘన విజయం సాధించినందుకు ఏఐటియుసి ఆధ్వర్యంలో ఆ సంఘం కార్మికులు బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ కార్యదర్శి సముద్రాల సుధాకర్, ఉపాధ్యక్షుడు భీమయ్య, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ సూర్య ప్రకాష్‌రావు, జాయింట్ సెక్రటరీ భరణి, ట్రెజరర్ నర్సింహారావు, సుధాకర్, వీర భద్రుడు, శ్రీను, సురేష్, ఉపేంద్రాచారి, వెంకటేశ్వర్లు, మోతీలాల్, కంచ శ్రీనివాస్, తాండవ కృష్ణ, శంకర్, అశోక్ , రాజశేఖర్, జయరాజ్, రవి, నరేందర్, రాంబాబు, శ్యామంత్, శ్రావణ్, యాకూబ్‌పాషా, న ర్సర్ బాలసుబ్రహ్మణ్యం తదితరులు ఉన్నారు.






## పంచాయతీ పాలనపై అవగాహన సమావేశం




*పెనుబల్లి, జనవరి 31, (ప్రభాతవార్త)*

గ్రామపంచాయితీలలో సర్పంచ్‌ల యొక్క కాలపరిమితి నేటితో ముగుస్తున్నందున ఈ నెల 2వ తేదీ నుండి గ్రామ పంచాయితీలకు ప్రత్యేక అధికారులుగా నియమింపబడే వివిధ శాఖల అధికారులకు, పంచాయితీ కార్యదర్శులకు కల్లూరు డిఎల్‌పిఓ వి. ప్రభాకర్, పెనుబల్లి తహశీల్దార్ జి.ప్రతాప్, ఎంపిఓ వి. కిషోర్ ఆధ్వర్యంలో బుధవారం పంచాయితీ పాలనపై మండల ప్రజాపరిషత్ కార్యాలయం నందు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

## ఐఎన్‌టియూసి జిల్లా అధ్యక్షులుగా కర్రి సదానందరావు



*పెనుబల్లి, జనవరి 31, (ప్రభాతవార్త*

ఖమ్మం జిల్లా ఐఎన్‌టియూసి ఫీల్డ్ అసిస్టెంట్లు యూనియన్ కమిటి సంజీవరెడ్డి భవన్‌లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెల్లా వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఐఎన్‌టియూసి ఖమ్మం జిల్లా అధ్యక్షులు కొత్త సీతారాములు, తెలంగాణ ఐఎన్‌టియూసి ప్రధాన కార్యదర్శి జలీల్ సమక్షంలో బుధవారం ఖమ్మం జిల్లా కమిటీను ఎన్నుకున్నారు. ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా కర్రి సదానందరావు, ప్రధాన కార్యదర్శిగా తురుగంటి సూర్యం, కోశాధికారిగా దారావత్ మాన్‌సింగ్, కార్యదర్శులుగా వీర్య, కొండా జాను, శ్రీనులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే

### - ఐఎన్‌టీయూసి యూనియన్ డైరీ ఆవిష్కరణ



*తల్లాడ, జనవరి 31, (ప్రభాతవార్త*

తల్లాడ ప్రభుత్వాసుపత్రిని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ పొట్టేటి సంధ్యారాణి, డాక్టర్ రత్న మనోహర్, సిహెచ్ఓ భాస్కర్, సూపర్‌వైజర్ కొత్తా పెద్ద పుల్లయ్యతో కలిసి ఆసుపత్రిలో కలియ తిరిగారు. ఈ సందర్భంగా రోగులు రోజుకు ఎంత మంది హాజరవుతున్నారని ప్రశ్నించి సమస్యలేమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఐఎన్‌టీయూసి-3194 యూనియన్ డైరీను సిహెచ్ఓ యం. భాస్కర్, డాక్టర్ రత్న మనోహర్‌తో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యేను సిబ్బంది ఘనంగా సన్మానించి జ్ఞాపిక అందజేశారు. ఈ కార్యక్రమంలో సామినేని రామప్పారావు తదితరులు పాల్గొన్నారు.



# తమకు రావలసిన పెండింగ్ బిల్లుల బకాయిలను చెల్లించండి

**-వివిధ గ్రామాల సర్పంచ్‌ల డిమాండ్**
**-గ్రామ పంచాయతీల స్పెషలాఫీసర్‌లకు సహకరించండి**
**-ఎంపిడివో కే.జమలారెడ్డి వెల్లడి**





*నేలకొండపల్లి, జనవరి 31 (ప్రభాతవార్త):*

తమకు రావలసిన పెండింగ్ బకాయిల బిల్లులు వెంటనే చెల్లించాలని రాజేశ్వరపురం, అమ్మగూడెం, ఆచార్లగూడెం గ్రామాల సర్పంచ్‌లు దండా పుల్లయ్య, గండు సతీష్, రేగూరి శ్రావణ్‌కుమార్ డిమాండ్ చేసారు. ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొని తమ గ్రామాలలో పలు అభివృద్ధి పనులు పూర్తి చేసినా, తమకు రావలసిన బకాయిల బిల్లులను నేటి వరకు చెల్లించలేదని వారు చెప్పారు. తమ పెండింగ్ బకాయిల బిల్లులు చెల్లించిన తర్వాతనే స్పెషలాఫీసర్‌లు తమ బిల్లులను పెట్టుకోవాలని వారు చెప్పారు. ఫిబ్రవరి 1వ తేదీ నుంచి గ్రామ పంచాయతీలలో స్పెషలాఫీసర్‌ల పాలన ఉంటుందని గ్రామ సర్పంచ్‌లు, ఎంపిటిసి మెంబర్‌లు సహకరించాలని నేలకొండపల్లి ఎంపిడివో కే.జమలారెడ్డి కోరగా పలువురు సర్పంచ్‌లు పై విధంగా వ్యాఖ్యానించారు. బుధవారం నేలకొండపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం స్థానిక ఎంపిపి వజ్జ రమ్య అధ్యక్షతన జరిగింది. ప్రస్తుత గ్రామ పంచాయతీల సర్పంచ్‌ల పదవీకాలం నేటితో ముగుస్తుండటంతో ఇదే వారికి చివరి సమావేశం కావడం గమనార్హం. ఈ సమావేశంలో నేలకొండపల్లి పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ ఆర్.శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ నేలకొండపల్లి హస్పిటల్ అప్‌గ్రేడ్ అయినందున ఇప్పటి నుంచి హస్పిటల్‌లో వైద్యులు 24 గంటలు రోగులకు సేవలను అందించేందుకు హస్పిటల్ నందు అందుబాటులో ఉంటారని, హస్పిటల్ వైద్యుల సేవలను రోగులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన చెప్పారు. ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపివో జే.బాలత్రిపురసుందరి మాట్లాడుతూ మండలంలో మెయిన్ అంగన్‌వాడీ కేంద్రాలు 64 ఉన్నాయని, అంగన్‌వాడీ కార్యకర్తలు పోస్టులు ఖాళీలు లేవని, అంగన్‌వాడీ ఆయాల పోస్టులు 12 ఖాళీలు ఉన్నాయని ఆమె చెప్పారు. ఈ సమావేశంలో వివిధ ప్రభుత్వ శాఖల మండల స్థాయి అధికారులు గత మూడు నెలల కాలంలో తాము జరిపిన అభివృద్ధి నివేదికలను చదివి వినిపించారు. ఈ సమావేశంలో జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మీ, మండల డిప్యూటీ తహసీల్దార్ ఇమ్రాన్, మండల ఏవో దేశబోయిన అరుణకుమారి, ఎంఈవో బి.రాములు, మండల పశువైద్యాధికారి డాక్టర్ టి.సంజయరెడ్డి, మండల విద్యుత్ ఏఇ కే.రామారావు, మండల సెర్ప్ అధికారిణి బి.అశోకరాణి, మండల ఇజిఎస్ ఏపివో ఆర్.సునీత, మండల పరిషత్ సూపరిండెంట్ బండి భాస్కరరావు, టైపిస్టు ఎస్‌కే.హుస్సేన్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసి మెంబర్‌లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి స్పెషలాఫీసర్ల పాలన

*ముదిగొండ,జనవరి 31, (ప్రభాతవార్త):*

సర్పంచుల పదవీకాలం 5సంవత్సరాలు నిన్నటితో ముగియడంతో రాష్ట్ర ప్రభుత్వం నేటి నుండి ఆఫీసర్ల పాలనకు రంగం సిద్ధం చేసింది. నేటి నుండి గ్రామాభివృద్ధికి నిధులు ఖర్చు చేయాలనుకుంటే పంచాయితీ కార్యదర్శి, స్పెషల్ ఆఫీసర్ చెక్కులపై సంతకం చేయాల్సి ఉంటుంది. ముదిగొండ మండలంలోని గ్రామ పంచాయితీల ఆఫీసర్ స్పెషల్ ఆఫీసర్ల వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.... ముదిగొండ గ్రామ పంచాయితీ స్పెషల్ ఆఫీసర్‌గా అశోక్‌కుమార్, మల్లబి వై రామారావు, బాణాపురం సూర్యనారాయణ, గోకినేపల్లి ఎం రాధా, చిరుమర్రి టి హిందూభవాని, పెద్దమండవ పెద్దరాంబాబు, కమలాపురం రెహమాన్, గంధసిరి వర్ధనాపు వంశి, మేడేపల్లి అకవరపు శిరీష, వాడాపురం దివ్యమనిషా, కిష్టాపురం, జి పవన్‌కళ్యాణ్, ఎడవల్లి పి రఘు, పమ్మి, ఎస్ లిఖిత, వెంకటాపురం, పి శ్రీనివాసరావు, వల్లపురం బి సైదులు, లక్ష్మీపురం ఏ హరికృష్ణ, సువర్ణపురం ఉషారాణి, ముత్తారం వహీదా, అమ్మపేట రాజకుమారి, వంద్రేగుపల్లి సావిత్రి, కట్టకూరు సంధ్యారాణి, మల్లన్నపాలెం చిన్న వెంకటేశ్వర్లు, మల్లారం ఆర్ వేణు, కమలాపురం ఉమా మహేష్ కుమార్, ఎడవల్లి లక్ష్మీపురం భగీరథ బాబు పైన తెలుపబడిన వారిని ముదిగొండ మండలంలోని పంచాయితీ స్పెషల్ ఆఫీసర్లుగా నియమితులైయ్యారు.

# అభివృద్ధి పనులకు ప్రారంభాలు, శంకుస్థాపనలు

*కొణిజర్ల,జనవరి31,(ప్రభాతవార్త):*



మండల పరిధిలో పెద్దగోపతి గ్రామంలో నూతనంగా నిర్మించిన పంచాయతీ కార్యాలయాన్ని అదే పంచాయతీ పరిధిలో ఉన్న అనంతరం గ్రామంలో నూతనంగా నిర్మించిన పల్లె దవాఖానాలను శాసనసభ్యులు మాలోతు రాందాస్‌నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం నూతన ప్రణాళికలు రచిస్తుందని, ప్రజావసర సౌకర్యాల కల్పన చేసి గ్రామాలను అభివృద్ధి చేస్తామని తెలిపారు. కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యేకు కాంగ్రెస్, టిడిపి శ్రేణులు మేళతాళాలతో ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమం అనంతరం జిల్లా పరిషత్ పెద్దగోపతి పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు సాయంత్రం వేళలో అల్పాహారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులందరూ ఉన్నతంగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని, వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గోసు మధు, కాంగ్రెస్ పార్టీ కొణిజర్ల మండల అధ్యక్షులు వడ్డే నారాయణరావు, కాంగ్రెస్ నాయకులు కోసూరి శ్రీనివాసరావు, కొణిజర్ల తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు తాతా సుధాకర్‌రావు, పెద్దగోపతి సర్పంచ్ తడికమళ్ళ దానియేలు, డాక్టర్ కొట్టి రమేష్, వివిధ గ్రామాల కాంగ్రెస్, టిడిపి నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సన్మాన కార్యక్రమంలో తోపులాట

ప్రారంభోత్సవ కార్యక్రమం అనంతరం కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే రాందాస్‌నాయక్‌ను సన్మానం చేస్తున్న సందర్భంగా పెద్దగోపతి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఊటుకూరు లరజిత్ కూడా ఎమ్మెల్యేను సన్మానించాలని శాలువా తీసుకొని ఎమ్మెల్యే మెడలో వేస్తున్న సమయంలో కొణిజర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్డే నారాయణరావు సదరు శాలువా లాగడంతో వారి మధ్య తోపులాట జరిగింది. ఇట్టి విషయం ఎమ్మెల్యే సాక్షిగా జరగడం కొసమెరుపు.

## రూ.20లక్షలతో మిషన్ భగీరథ పైప్ లైన్

*కామేపల్లి, (ప్రభాతవార్త):*

ఊట్కూరు బస్సు స్టేజి నుండి గ్రామంలోని మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ వరకు రూ.20లక్షలతో మంచినీటి పైప్‌లైన్‌ను ఏర్పాటు చేసి ఫిబ్రవరి నాటికల్లా గ్రామస్తులకు నీళ్లు అందిస్తామని సర్పంచ్ కొడెం సులోచన, ఎంపీటీసీ ఏపూరి హేమమాలిని, ఉప సర్పంచ్ ఏపూరి లతాదేవి, ఎంపీడీవో కుడుముల విజయభాస్కర్‌రెడ్డి, మిషన్ భగీరథ గ్రిడ్ ఏఈఈ ఎం.చిరంజీవి అన్నారు.బుధవారం పైపులైన్ పనులను లాంఛనంగా ప్రారంభించారు. త్వరితగతిన పనులను చేపట్టి పూర్తి చేసి త్రాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించడం జరుగుతుందన్నారు.గ్రామంలో మంచినీటి సమస్య పరిష్కారం కొరకు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య రూ.20లక్షలు కేటాయించడం పట్ల ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు, పంచాయితీ పాలకవర్గ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్‌నాయకులు ఏపూరి మహేంద్రకుమార్, పంచాయితీ కార్యదర్శి రవి, కాంట్రాక్టర్ ఎలమద్ది రమేష్, పంచాయితీ సిబ్బంది, మిషన్ భగీరథ సిబ్బంది, కర్నాటి ముత్తయ్య, జి.బుచ్చిరాములు, పోలేపల్లి వెంకటేశ్వర్లు, రాయల లక్ష్మయ్య, ఏపూరి వెంకటేశ్వర్లు,ఉపేందర్,షేక్ సలీమ్, ఎంఎస్ఎస్,వేలాద్రి,ఇసాక్,మిషన్ భగీరథ వర్క్‌ఇన్స్‌పెక్టర్ అంజయరాజు తదితరులు పాల్గొన్నారు.




## నకిలీ విత్తన విక్రయదారులు, సీడ్ కంపెనీల పై పిడి యాక్టు నమోదు చేయండి

**-మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులకు ఆదేశం**



*నేలకొండపల్లి, జనవరి 31 (ప్రభాతవార్త):*

నకిలీ వరి విత్తన విక్రయ దుకాణాదారులు, నకిలీ విత్తనాలు సరఫరా చేసిన సీడ్ కంపెనీల పై వ్యవసాయశాఖ ఉన్నతాధికారులు పిడి యాక్టు నమోదు చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. బుధవారం కూసుమంచి లోని మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయం నందు బుద్దారం గ్రామంకు చెందిన ఆరెకట్ల గురవయ్య, చెరువుమాధారంకు చెందిన రామిరెడ్డి మరి కొందరు రైతులు నకిలీ విత్తనాల వలన తాము నష్టపోయామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి తక్కువ సమయంలో కంకులు వేసిన వరి నారును చూపారు. వరి నాటు వేసిన 60 రోజుల లోనే వరి కంకులు రావడంతో ఆందోళనకు గురైన సదరు రైతులు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కల్సి తమకు న్యాయం చెయ్యాలని కోరడంతో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పై విధంగా వ్యవసాయశాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు.

## మేడేపల్లి సర్పంచ్‌కు ఘనంగా సన్మానం



*ముదిగొండ,జనవరి 31, (ప్రభాతవార్త):*

పదవీ కాలం పూర్తి అయిన సందర్భంగా మండల పరిధిలోని మేడేపల్లి సర్పంచ్ సామినేని రమేష్‌ను ఘనంగా సన్మానించారు. గురువారం సర్పంచులు పదవీకాలం పూర్తి అవుతున్న నేపథ్యంలో బుధవారం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొని సర్పంచ్, పాలకవర్గాన్ని సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయితీ పాలక మండలి వీడ్కోలు విరమణ సభను ఏర్పాటు చేయగా సభలో 5ఏళ్ళ పదవికాలంలో సర్పంచ్ అందించిన సేవలు, గ్రామంలో చేసిన పనులు గ్రామాభివృద్ధి గురించి గుర్తు చేసుకున్నారు. ఈ టర్మ్ సర్పంచుల పాలనలో పల్లెప్రగతి ఎన్నో అభివృద్ధి పనులు జరిగాయిన, కరోనా మహమ్మరి వీరి పదవి కాలంలోనే వచ్చిందని, ఆ సమయంలో సర్పంచుల సేవలు మరువలేనివని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సామినేని హరిప్రసాద్, తహశీల్దార్ వై రామారావు, సొసైటీ అధ్యక్షులు సామినేని వెంకటేశ్వర్లు, ఎంపీడీవో అశోక్, వైద్యాధికారి అరుణాదేవి, ఏఈవో రాధ, ఏఈ రామారావు, ఏపీఎం చిన్న వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.





# పదో తరగతి ఫలితాలపై ప్రత్యేక దృష్టి






### 100శాతం ఉత్తీర్ణత సాధించాలి

**సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ విపి గౌతమ్**

**ఖమ్మం,జనవరి 31, ప్రభాతవార్త :** 10వ తరగతి ఫలితాలపై ప్రత్యేక దృష్టి సారించి 100శాతం ఉత్తీర్ణత సాధించేందుకు విద్యార్థులను సమాయత్తం చేయాలని, ప్రాథమిక విద్యా ప్రమాణాలను పెంపొందించాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ విద్యాశాఖాధికారులను బుధవారం ఆదేశించారు. నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో 10వ తరగతి గత సంవత్సరం ఫలితాలు, ఎఫ్ఎల్ఎం, డిసెంబర్ నెల పరీక్షా ఫలితాలపై సమగ్ర శిక్ష సెక్టోరియల్ అధికారులు, మండల విద్యాధికారులు, మండల నోడల్ అధికారులు, ఎఫ్ఎల్ఎన్ రిసోర్స్ పర్సన్స్ సీపీడి బృందం పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో కలెక్టర్ సమీక్షించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... 2022-23వ సంవత్సరంలో 10వ తరగతి ఉత్తీర్ణత శాతాన్ని బేరీజ్ వేసుకొని ఈ విద్యా సంవత్సరంలో 10వ తరగతి 100శాతం ఫలితాలు సాధించే లక్ష్యంతో పాఠ్యాంశం వారీగా ఉపాధ్యాయులతో ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించడంతో పాటు ఎఫ్ఏ 1,2మార్కుల సాధన, ఎస్ఏ1లో 80నుండి 100శాతం సాధించిన విద్యార్థుల సామర్థ్యాలను గుర్తించి వారిని ఉత్తేజపర్చాలన్నారు. పబ్లిక్ పరీక్షలలో 100శాతం ఫలితాల సాధనకు పాఠశాల స్థాయి కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. 1 నుండి 5వ తరగతి విద్యార్థులకు ప్రాథమిక స్థాయిలో విద్యార్థుల సామర్థ్యాలను పెంపొందించడానికి ఎఫ్ఎల్ఎం కార్యక్రమాల అమలును పెంపొందించాలన్నారు. ఇంగ్లీష్ మీడియం బోధనను పటిష్టంగా అమలు చేయుటకు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. వర్క్‌బుక్స్ అభ్యాస దీపికలు, ఐఎఫ్‌పీలు, ఇతర డిజిటల్ రిసోర్సెస్ వినియోగంతో విద్యార్థుల విద్యాప్రమాణాలను పెంపొందించాలన్నారు. ప్రధానోపాధ్యాయులు ప్రతి విద్యార్థినిపై దృష్టి సారించి వారిలో ఉన్న నిమ్నతను తొలగించి వెనుకబడి ఉన్న విద్యార్థులను గుర్తించి ప్రత్యేకంగా ఆయా సబ్జెక్టుల ఉపాధ్యాయులతో పాఠ్యాంశంపై ఉన్న సందేహాలను నివృత్తి చేయించేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి సత్యప్రసాద్ శిక్షణ అసిస్టెంట్ కలెక్టర్ మయాంక్‌సింగ్, జిల్లా విద్యాశాఖాధికారి సోమశేఖరశర్మ, ట్రైబల్ వెల్ఫేర్ డిడి విజయ, వివిధ అధికారులు, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.



## నేత్రానందపర్వంగా రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి వారి కళ్యాణం కన్నులపండుగగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయి ద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోక్త్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్ఛరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

## 3న బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ సమావేశం

**-ముఖ్య అతిథిగా పాల్గొననున్న మాజీ మంత్రి హరీష్‌రావు**

**-వివరాలు వెల్లడించిన ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు**

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**



భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ .. మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల ఈ నెల 3వ తేదీన జరిగే పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించిన సమావేశానికి అన్ని మండలాల నుండి మండల అధ్యక్ష, కార్యదర్శులు, మండల నాయకులు, ముఖ్య కార్యకర్తలు, సీనియర్ నాయకులు అందరూ పాల్గొనాలని ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు, పార్లమెంట్ సభ్యురాలు మాలోత్ కవిత, మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు హాజరవుతారని తెలియజేశారు. కావున సకాలంలో 10లోపు కేకే ఫంక్షన్ హాల్‌కు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నియోజకవర్గ నాయకుడు రావులపల్లి రాంప్రసాద్, వెంకటాపురం మండల అధ్యక్షుడు గంప రాంబాబు, భద్రాచలం మండల ఉపాధ్యక్షుడు రత్నం రమాకాంత్, జాయింట్ సెక్రటరి బొంబోతుల రాజీవ్, మండల నాయకులు అకోజు సునీల్‌కుమార్, పెద్దిరాజు శ్రీనివాస్, నాగేంద్రబాబు, చర్ల మండల నాయకులు కాపుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## ఏజెన్సీ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా కృషి చేస్తా

**-ప్రజలకు అవసరమైన వైద్య పరికరాలు తీసుకువస్తా**

**-మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో మూడు కొత్త విభాగాలు ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం**

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 31 :** పినపాక ఏజెన్సీలోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేలా కృషి చేస్తానని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన బుధవారం మణుగూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన ఐసోలేషన్, డెంటల్, బ్లడ్ బ్యాంక్ విభాగాలను ప్రారంభించి మాట్లాడారు. పిల్లల సంరక్షణ కోసం ఐసోలేషన్, ప్రజలకు అందుబాటులో ఉండేవిధంగా బ్లడ్ బ్యాంక్, డెంటల్ విభాగాలను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. ప్రజలకు అవసరమైన వైద్య పరికరాలు తీసుకువచ్చే దాంట్లో ముందుంటా అన్నారు. నియోజకవర్గంలోని ప్రజలు ఆసుపత్రిలో వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటారు. తొలుత ఆసుపత్రిలోని రోగులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో డీసీహెచ్ఎస్ డాక్టర్ రవిబాబు, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సునిల్, సర్పంచ్ బచ్చల భారతి, వైద్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు ఏరియాలో 82 శాతం బొగ్గు ఉత్పత్తి నమోదు



**-సమిష్టి కృషితో నిర్దేశిత లక్ష్యం సాధిస్తాం**

**-మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్**

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 31 :** సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో 82 శాతం బొగ్గు ఉత్పత్తి నమోదైనట్లు ఏరియా జీఎం దుర్గం రామచందర్ తెలిపారు. ఆయన బుధవారం స్థానిక జీఎం కార్యాలయంలోని కాన్ఫిరెన్స్ హాల్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గడిచిన మాసంలో ఏరియాలో బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 11,18,100 టన్నులకు గాను 9,13,577 టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు బొగ్గు ఉత్పత్తి 82 శాతం నమోదైందన్నారు. ఏరియాలో ఓవర్ బర్డెన్ 15లక్షల క్యూబిక్ మీటర్ల వెలికితీతకు గాను 15.64 లక్షల క్యూబిక్ మీటర్లు తీయడం జరిగిందని 104 శాతం ఓబీ ఉత్పత్తి నమోదైందన్నారు. ప్రతి రోజు బీటీపీఎస్‌కు 16 వేల టన్నుల బొగ్గు సరఫరా చేస్తున్నామన్నారు. ఏరియా టార్గెట్‌ను సమిష్టి కృషితో సాధిస్తామన్నారు. ఏరియాలో డంపర్ డ్రైవర్ల కొరతతోపాటు ఆపరేటర్ల కొరత కూడా ఉందన్నారు. అన్నింటినీ అధిగమిస్తూ అనుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామన్నారు. ఇటీవల డ్రైవర్లు రావడంతో కొన్ని డంపర్లు నడుస్తున్నాయాయని ఆపరేటర్లు తక్కువగా ఉన్నారని ఇతర ఏరియాల నుండి రావడంలేదన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఏరియా అధికారులు డి.వెంకటేశ్వర్లు, సలగల రమేష్, ఎం.నర్సి రెడ్డి, మేరీ కుమారి, అనురాధ, జె.శ్రీనివాస్, సింగు శ్రీనివాస్, అబ్దుల్ షబ్బీరుద్దీన్, బాబుల్ రాజ్‌లు పాల్గొన్నారు.